

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 22, మార్చి 2026 | 16 పేజీలు

చిట్యాల మండలం రామచంద్రపూర్ గ్రామంలోని మావోయిస్ట్ గాజే రాజు ఇల్లు



# రాజన్న జాడేది?

**మావోయిస్ట్ గాజే రాజు అలియాస్ గాదే రవి ఉనికిపై స్పష్టత కరువు**

**ముంచుకోస్తున్న ఆపరేషన్ కగార్ గడవు**

**పోలీసుల రికార్డుల్లో జిల్లాకు చెందిన ఏకైక ఆక్టివ్ మావోయిస్ట్ రాజన్నే**

**దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ కమాండర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం**

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త : మావోయిస్ట్‌ల తుదిముట్టింపే లక్ష్యంగా కేంద్రహోంశాఖ చేపట్టిన ఆపరేషన్ కగార్ తుది దశకు చేరుకుంది. మార్చి 31తేదితో కేంద్రం విధించుకున్న ఆపరేషన్ కగార్ గడువు ముగుస్తుండటంతో ఇప్పటికే నక్సల్స్ పెద్దతలలు భద్రత బలగాల ముందు లొంగిపోయాయి. మరికొంత మంది కుడా అడవిబాట విడిచిపెట్టి జనజీవనస్రవంతిలో కలిసేందుకు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన పలువురు మావోయిస్ట్‌లు లొంగిపోవడం జరిగింది. జిల్లాకు చెందిన గాజే రాజు అలియాస్ గాదే రవి ప్రస్తుతానికి లొంగిపోని మావోయిస్ట్‌గా ఉన్నట్లు పోలీసుల రికార్డుల్లో ఉంది. దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ కమాండర్‌గా చత్తీస్‌ఘడ్ పరిధిలో గాజే రాజు అలియాస్ గాదే రవి పనిచేస్తున్నట్లు సమాచారం. ఆపరేషన్ కగార్ గడువు ముగిసేలోపు రాజన్న లొంగిపోతాడో లేక అడవిబాటలోనే ఉంటాడో చూడాలి.

2లో



16లో

## హత్య కేసును ఛేదించిన మడికొండ పోలీసులు

## హోటళ్లకు గుదిబండగా మారిన గ్యాస్ బండ

గ్యాస్ కొరతతో పలు హోటళ్ల మూసివేత

ఇబ్బందుల్లోకి కూరుకపోతున్న యాజమాన్యం



16లో





మత సామరస్యానికి ప్రతీక

# రంజాన్..

అంబరాన్నంటిన రంజాన్ వేడుకలు..

ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు....

సోదరభావానికి ప్రతీకగా నిలిచిన ఈద్‌ఉల్‌ఫితర్

ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షల పర్వం

తూర్పు రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

2లో

కాటారం, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో రంజాన్ పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శనివారం ఉదయం స్థానిక ఈద్గా వద్దకు ముస్లిం సోదరులు భారీగా చేరుకుని సామూహిక ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు.

# రాజన్న జాడేది....?

**మావోయిస్ట్ గాజే రాజు అలియాస్ గాదే రవి ఉనికిపై స్పష్టత కరువు.**

**ముంచుకోస్తున్న ఆపరేషన్ కగార్ గడవు**

**పోలీసుల రికార్డుల్లో జిల్లాకు చెందిన ఏకైక ఆక్టివ్ మావోయిస్ట్ రాజన్నే**

**దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ కమాండర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం.**

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త :** మావోయిస్టుల తుదిముట్టింపే లక్ష్యంగా కేంద్రహోంశాఖ చేపట్టిన ఆపరేషన్ కగార్ తుది దశకు చేరుకుంది. మార్చి 31తేదితో కేంద్రం విధించుకున్న ఆపరేషన్ కగార్ గడువు ముగుస్తుండటంతో ఇప్పటికే నక్సల్స్ పెద్దతలలు భద్రత బలగాల ముందు లొంగిపోయాయి. మరికొంత మంది కుడా అడవిబాట విడిచిపెట్టి జనజీవనస్రవంతిలో కలిసేందుకు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన పలువురు మావోయిస్టులు లొంగిపోవడం జరిగింది. జిల్లాకు చెందిన గాజే రాజు అలియాస్ గాదే రవి ప్రస్తుతానికి లొంగిపోని మావోయిస్టుగా ఉన్నట్లు పోలీసుల రికార్డుల్లో ఉంది. దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ కమాండర్‌గా చత్తీస్‌ఘడ్ పరిధిలో గాజే రాజు అలియాస్ గాదే రవి పనిచేస్తున్నట్లు సమాచారం. ఆపరేషన్ కగార్ గడువు ముగిసేలోపు రాజన్న లొంగిపోతాడో లేక అడవిబాటలోనే ఉంటాడో చూడాలి.

### చిన్నతనంలోనే అడవిబాట

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం రామచంద్రపూర్ గ్రామానికి చెందిన గాజే సదయ్యకు ముగ్గురు సంతానం కాగా రెండో కొడుకే గాజే రాజు అలియాస్ గాదే రవి. మావోయిస్టుల ప్రభాల్యం అధిక ఉన్న సమయంలో ఉమ్మడి చిట్యాల మండలంలో మావోల సానుభూతిపరులు అధికంగా ఉండేవారు. నిత్యం మావోలు సంచరించే ప్రాంతం కావడంతో అప్పటి యువత నక్సలిజంవైపు మొగ్గుచూపేవారు. 90ల్లోనే గాజే రాజు తన ఆరవ తరగతి చదివే సమయంలోనే అడవి బాట పట్టినట్లు సమాచారం. చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో చదువుకున్న రాజన్న ఎప్పటిలాగే స్కూల్‌కు వెళ్లి మళ్లీ ఇంటికి తిరిగిరాలేదు. చిట్యాల సమీపంలోని శాంతినగర్ గుట్టల్లో ఆశ్రయం పొందుతున్న మావోల విషయం తెలుసుకుని వారి వెంటనే దళంలోకి వెళ్లినట్లు రాజన్నతో చదువుకున్న స్నేహితులు వెల్లడిస్తున్నారు. రాజన్న దళంలోకి వెళ్లి దాదాపు 30 సంవత్సరాలు దాటినట్లు సమాచారం. తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో పనిచేసి ప్రస్తుతం చత్తీస్‌ఘడ్ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ కమాండర్‌గా పనిచేస్తున్నటుట్ల సమాచారం.



చిట్యాల మండలం రామచంద్రపూర్ గ్రామంలోని మావోయిస్ట్ గాజే రాజు ఇల్లు

### మావోలు లొంగిపోతున్న...రాజన్న జాడే లేదు.

ఆపరేషన్ కగార్ పేరిట దేశవ్యాప్తంగా ఉన్న మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్రబలగాలు దూసుకుపోతు మావోల కీలక స్థావరాలను కైవసం చేసుకుంటున్నాయి. ఆపరేషన్ కగార్ మావోలను కంగారు పెడుతుండటంతో చేసేదేంలేక చాలా మంది మావోయిస్టులు అడవిబాటను వదిలి జనజీవనస్రవంతిలో కలిసిపోతున్నారు. దేవ్‌జీ,ఆశన్న లాంటి అగ్ర నాయకత్వం ఇప్పటికే లొంగిపోగా మరికొంత మంది లొంగిపోయేందుకు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇద్దరు మావోయిస్టులు ఇప్పటికే లొంగిపోయారు. దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ డివిజన్ వింగ్ కమాండర్‌గా పనిచేసిన భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామానికి చెందిన మచ్చ సాంబయ్య అలియాస్ సురేందర్, సతీస్ 2025 జనవరి 11వ తేదిన భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖారే ఎదుట లొంగిపోయారు. సిపిఐ ఏరియా కమీటి మెంబర్‌గా పనిచేసిన జిల్లాలోని రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన చెన్నూరి హరీష్ అలియాస్ రామన్న 2025 ఆగస్టు 21వ తేదిన రాజకొండ పోలీస్ కమీషనర్ ఎదుట లొంగిపోయాడు. పోలీస్ రికార్డులో జిల్లాకు చెందిన ఏకైక ఆక్టివ్ మావోయిస్ట్ రాజన్న జాడే తెలియడం లేదు. గతంలో వివిధ ఎన్‌కౌంటర్‌లల్లో తప్పించుకున్న రాజన్న ప్రస్తుతానికి ఎక్కడ ఉన్నాడనేది భద్రత దళాలకు అంతుచిక్కడం లేదు. చత్తీస్‌ఘడ్ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ కమాండర్‌గా ఉన్న రాజన్న పలు ఆపరేషన్‌లల్లో పాల్గొన్నట్లు భద్రత దళాల రికార్డుల్లో నమోదు అయ్యింది. రాజన్నపై రూ. 5లక్షల రివార్డ్ ఉంది. కమ్మాండర్ హోదాలో మావోయిస్ట్ పార్టీలో పనిచేస్తున్న రాజన్న లొంగిపోకపోవడంకు పార్టీ పట్ల విధేయతతో పాటు కుటుంబ వ్యవహారమే కారణం అనే వాదనలున్నాయి. చిన్నభిన్నం అయిన కుటుంబం వద్దకు చేరడం కంటే పార్టీలోనే ఉంటూ పనిచేయడమే ఉత్తమం అనే నిర్ణయంకు రాజన్న వచ్చినట్లు సమాచారం

# యూపీఎస్సీ ఫలితాల్లో మెరిసిన ఉమ్మడి జిల్లా వాసులు జయశంకర్

**భూపాలపల్లి, ప్రభాతవార్త, మార్చి 6:** ప్రతిష్టాత్మక ఆల్ ఇండియా సివిల్స్ ర్యాంకింగ్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వాసులు ప్రభంజనం సృష్టించారు. శుక్రవారం వెలువడిన యూపీఎస్సీ ఫలితాల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన ఆరుగురు ర్యాంకులు కవచనం చేసుకున్నారు. తెలంగాణ స్టేట్ నుండి యుపిఎస్సి ఫలితాల్లో 20 మంది మెరుగైన ర్యాంకులు సాధించగా అందులో ఆరుగురు ఉమ్మడి వరంగల్ జిల్లా వాసులు కావడం గమనార్హం. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన అట్ల తరుణ్ తేజ 123, బెథి విక్రమ్ 473, అనిశెట్టి ఆశిష్ 676, ములుగు జిల్లాకు చెందిన దైనంపల్లి ప్రవీణ్ 793, జనగామ కు చెందిన బానోత్ భరత్ కుమార్ 900, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన జితేందర్ నాయక్ 939 ర్యాంకులు కైవసం చేసుకున్నారు. తమ వారు యూపీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల ఆయా అభ్యర్థుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఫలితాల్లో మెరిసిన సింగరేణి కార్మికుని కుమారుడు సివిల్స్ ర్యాంకింగ్లో 939 ర్యాంకు సాధించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సింగరేణి కార్మికుని కుమారుడు. ఐఐటి ఖరక్ పూర్ లో చదువుకున్న జితేందర్ నాయక్. జితేందర్ నాయక్ తండ్రి సింగరేణి వర్క్ షాప్ లో కార్మికునిగా పనిచేస్తున్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్..

**అంబరాన్నంటిన రంజాన్ వేడుకలు..**

**ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు....**

**సోదరభావానికి ప్రతీకగా నిలిచిన ఈద్‌ఉల్‌ఫితర్**

**ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షల పర్వం**

**కాటారం, మార్చి 21, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో రంజాన్ పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శనివారం ఉదయం స్థానిక ఈద్గా వద్దకు ముస్లిం సోదరులు భారీగా చేరుకుని సామూహిక ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు. నూతన వస్త్రాలు ధరించిన చిన్నా, పెద్దా అంతా కలిసి భక్తిశ్రద్ధలతో అల్లాహ్‌ను ఆరాధించారు. ఈద్గా వద్ద జరిగిన ప్రార్థనల అనంతరం మత పెద్దలు ఖురాన్ పఠనం చేస్తూ పండుగ విశిష్టతను వివరించారు. ఈ పండుగ ప్రేమ, శాంతి మరియు సోదరభావానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రత్యేక దువాలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఈద్గాను సందర్శించి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగను జరుపుకోవడం లౌకిక స్ఫూర్తికి అద్దం పడుతుందని నాయకులు కొనియాడారు. రంజాన్ మాసం ముగింపు సందర్భంగా నిరుపేదలకు జకాత్ మరియు ఫిత్రా రూపంలో దానధర్మాలు పంపిణీ చేశారు. పండుగ సందర్భంగా ముస్లిం ఇళ్లలో అతిథులకు షీర్ కుర్మా వడ్డించి విందు ఇచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఈద్గా పరిసరాల్లో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ

**తూర్పు రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ సిటి మార్చి21 ప్రభాతవార్త** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. మట్టేవాడ,ఎల్బీ నగర్, ఖిలా వరంగల్, ఈద్గాల్లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులను ఉద్దేశించి ప్రసంగించారు. పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఆచరించడం గొప్ప విషయం అన్నారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి మధ్య కుల మతాలకు అతీతంగా సోదరి భావాన్ని పెంచుతుంది అన్నారు.అనంతరం ఆధ్యాత్మికత తో పండుగ జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించి నట్లు చెప్పారు.ఈ రంజాన్ పండుగ సందర్భంగా మట్టేవాడ,ఖిలా వరంగల్, ఎల్బీ నగర్,చింతల్ తో పాటు పలు ఈద్గాలకు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం సంతోషం అన్నారు.అలాగే ముస్లిం సోదరుల సంక్షే మార్థం కుట్టు మిషన్ లు,రంజాన్ తోఫా లు పంపిణీ చేయడం గొప్ప విషయం అని తెలిపారు.ఈ రంజాన్ వేడుకల్లో నగర మేయర్ గుండు సుధారాణి,మైనార్టీ మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్న సేవలో కేంద్రమంత్రి బండి సంజయ్

**మల్యాల/ప్రభాతవార్త :** కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ నగర కార్పొరేషన్ మేయర్, పలువురు కార్పొరేటర్లతో కలిసి శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా కొండగట్టు ఆలయ అర్చకులు, అధికారులు కేంద్రమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, బండి సంజయ్ అంజన్న ఆలయం చుట్టూ ప్రదక్షిణ లు చేశారు, ఇదిలా ఉండగా, కేంద్ర మంత్రి సంజయ్ ఇటీవల చేపట్టిన కొండగట్టుకు అంజన్న ఆశీర్వాద యాత్ర సక్సెస్ చేసుకోగా, అంజన్న ఆలయానికి వచ్చేసరికి రాత్రి సమయం మించిపోయి ఆలయం మూసి ఉండడంతో అంజన్న ఆలయ రాజ గోపురం వద్దనే టెంకాయ కొట్టి స్వామివారిని తలుచుకొని వెళ్లిపోయిన కేంద్రమంత్రి త్వరలోనే స్వామివారిని దర్శించు కుంటామని అప్పుడు పేర్కొన్నారు, దీంతో మంత్రి సంజయ్ నూతనంగా ఎన్నికైన మేయర్ కార్పొరేటర్లు బిజెపి శ్రేణులతో కలిసి కొండగట్టుకు వచ్చి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ఆశీర్వచనాలను అందజేశ ారు, కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, బోయని పల్లి ప్రవీణ్ రావు బండ రమణారెడ్డి, బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, నాయకులు బొట్ల ప్రసాద్, మద్దుట్ల సర్పంచ్ సంకుర్తి తిరుపతి, పొన్నగంటి రమేష్, కొల్లూరి గంగాధర్ పాల్గొన్నారు

### కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల సందడి

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం శనివారం భక్తుల రద్దీతో నిండిపోయింది, వివిధ ప్రాంతాల నుండి శ్రీ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు, దీంతో ఆలయ పరిసరాలన్నీ రద్దీగా మారాయి, ఈ సందర్భంగా భక్తులు తమ ఇలవేల్పు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు, ఉగాది అనంతరం వచ్చిన శనివారం కావడంతో శ్రీ స్వామివారిని దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో, ఆలయంలో అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు, అంతేకాకుండా పలువురు వీఐపీలు కూడా ఇదే సందర్భంలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చారు, వీఐపీల తాకిడితో పాటు కేంద్ర సహాయం మంత్రి బండి సంజయ్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, కార్పొరేటర్లు బిజెపి శ్రేణులు తరలిరావడంతో ఆలయంలో సందడిగా మారింది, ఇదిలా ఉండగా భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులతో కొండగట్టు లో వాహనాల పార్కింగ్ సమస్య తలెత్తకుండా ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు క్లియరెన్స్ చేశారు.

# ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలి

**బచ్చన్నపేట, మార్చి 21 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 23న నిర్వహించనున్న చలోఅసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ పిలుపు నిచ్చినట్లు బిజెపి మండలపార్టీ అధ్యక్షులు బంగారు మహేష్ తెలిపారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీల హామీలను అమలు చేయడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని, ప్రజలను మోసం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ, యువతకు నిరుద్యోగ భృతి ఉద్యోగావకాశాలు, మహిళలకు భద్రత సంక్షేమ పథకాలు వంటి అనేక హామీలను ప్రకటించినప్పటికీ, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరిని ప్రదర్శిస్తోందన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పెన్షన్లు పెంచుతామని చెప్పి మాట తప్పిందని, రైతులకు ఎకరానికి రూ.6వేలచొప్పున మూడు విడతల్లో ఇవ్వాల్సిన మొత్తం ఎకరాకు 18వేలు రావలసిన రైతు భరోసా డబ్బులను ఇప్పటి వరకు విడుదల చేయకుండా ఎగ్గొట్టిందని విమర్శించారు. వెంటనే రైతుల ఖాతాల్లో ఇట్టి పెండింగ్ రూపాయలు 18,000 జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇస్తామని హామీ ఇచ్చినా వాటిని అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ హామీలను నిలబెట్టుకోలేకపోయినచో ఈ ప్రభుత్వానికి నిరసనగా ధర్నా ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడటానికి, ప్రభుత్వం వెంటనే తన వైఖరిని మార్చుకునేలా ఒత్తిడి తేవడానికే చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో రేగొండ మండలానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# విభేదాలు పక్కనపెట్టి.. గ్రామాభివృద్ధికై ముందుకు వచ్చి

### -అభివృద్ధికి కమిటీల ఏర్పాటు

### -గొల్లపల్లి గ్రామ యువత ప్రతిజ్ఞ

**చెన్నారావుపేట, మార్చి 21, ప్రభాతవార్త**



ఎలాంటి విభేదాలు ఉన్నా పక్కనపెట్టి గ్రామాభివృద్ధిని కోరుతూ యువత ముందుకు వచ్చిన సంఘటన మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నెలకొంది. ఉమ్మడి ఖాదర్‌పేట గ్రామం నుండి విడిపోయి నూతనంగా ఏర్పడిన గొల్లపల్లి అన్ని కులాలు, మతాల వారికి నిలయం అలాంటి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకొని ఆదర్శంగా నిలువాలని గ్రామ యువత ఏకమయ్యారు.

-సమావేశంలో పలు తీర్మాణాలు...

కాగా గ్రామంలో శనివారం యువత సమావేశమై పలు అంశాలపై చర్చించుకొని తీర్మాణించారు. ముఖ్యంగా గ్రామ పరిధిలో నాటుసారా అమ్మకాన్ని నిషేదించడం అలాగే హనుమాన్ ఆలయ నిర్మాణం, గ్రామ దేవత బొడ్రాయి అభివృద్ధి పనులు, దుర్గమ్మ దేవాలయానికి ప్రహరి నిర్మాణం, గ్రామంలో చెట్లు నాటడం, పారిశుద్ధ్య నివారణ, పరిసరాల పరిశుభ్రత అలాగే కమిటీ చేసిన తీర్మాణాలు ఉల్లంఘిస్తే రూ.5వేల జరిమాన అంటూ తీర్మాణించి ప్రతిజ్ఞ చేసుకున్నారు.

-వివిధ కమిటీల ఏర్పాటు....

కాగా గ్రామంలో గొల్లపల్లి, రాముతండా, కోరంకుంటతండా కలుపుతూ దేవాదాయ కమిటిని ఏర్పాటు చేశారు. ఇందులో భూక్య రాజ్‌కుమార్ గౌరవ స్థానం కాగా, గుగులోతు విజయ్, బట్టమేకల అనిల్, గుగులోతు బద్యాజి, భూక్య విజయ్, గొస్కుల ప్రభాకర్, దారావత్ భరత్‌లు ఉన్నారు. అలాగే ఎక్సైజ్ శాఖ కమిటీ సభ్యులుగా భూక్య సురేష్, బానోతు సురేష్(ఉపసర్పంచ్), బొమ్మెర సతీష్, బట్టమేకల దేవేందర్, గుగులోతు రామ్‌చంద్రు, ఎర్రం నాగుల స్వామిలు ఉన్నారు. అలాగే మంచినీటి అండ్ కరెంటు కమిటీ బాధ్యులుగా గుగులోతు నరేష్, దేవేందర్, పారిశుద్ధ్య కమిటీ అధ్యక్షులుగా బాదావత్ నరేష్‌లు ఉన్నారు.

## కొత్త ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభించిన మున్సిపాలిటీ చైర్‌పర్సన్

**నర్సంపేట, మార్చి 21, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణంలోని 10వార్డు వివేకానంద కాలనీలో గీతాంజలి డీజీ స్కూల్ దగ్గర కొత్త ట్రాన్స్ ఫార్మర్‌ను శనివారం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్, 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ అవసరాలకు మరియు పెరుగుతున్న విద్యుత్తు అనుగుణంగా లో వోల్టేజ్ సమస్యలు ఎదురవకుండా నూతన ట్రాన్స్ఫర్లను ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. 10 వార్డ్ వివేకానంద కాలనీ ప్రజలు కరెంట్ సరఫరా సరిగా లేకపోవడం, ఓవర్ లోడ్‌తో జంపర్లు కాలి పోవడంతో కరెంట్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యను గుర్తించి 10 వార్డు వివేకానంద కాలనీ కొంత ఏరియాకి కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నర్సంపేట పట్టణంలో ఎక్కడ ప్రజలకు విద్యుత్ సరఫరా ఇబ్బంది కాకుండా చేయాలనే ఆలోచనతో గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు విద్యుత్ అధికారుల సహకారంతో సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బాణాల ప్రసన్న, వేల్పుల శ్రీలత, శ్రీరామోజు రోజా రాణి, పొన్నాల మనీషా, ఇస్లావత్ రమ విద్యుత్ శాఖ ఎఈ, లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మెన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అన్యాయం

### -ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా అధ్యక్షుడురమేష్

**చెన్నారావుపేట, మార్చి 21, ప్రభాతవార్త**

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అన్యాయం జరిగిందని ఏఐఎఫ్‌డీఎస్ (అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అన్యాయం చేసిందని ప్రభుత్వ విద్యారంగ సంస్థలు చాలా సమస్యలతో ఉన్నాయన్నారు. ప్రభుత్వ హాస్టల్స్ [illegible] పాఠశాలలు, యూనివర్సిటీలు, సమస్యలతో కొట్టుమిట్టు లాడుతున్నాయని ఈ బడ్జెట్ విద్య రంగానికి సరిపోదన్నారు. 3,24,234 కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించింది కేవలం 26,674 కోట్లే అన్నారు. 2026-27 ఆర్థిక సంఘం కేటాయింపులలో విద్యారంగానికి బడ్జెట్ లో కేటాయించిన నిధులు 8.22శాతం మాత్రమే అని అన్నారు. 2025-26 ఆర్థిక సంఘంలో 7.6 కేటాయించగా ఈ సారి కేటాయింపులు 8.22శాతం అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామన్నా ప్రతిపాదన చేసి మళ్లీ వెన్నుపోటు పొడిచింది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిధులు కేటాయించాలన్నారు.

## నేరాలు-దారుణాలు

## క్రిస్టియన్ కార్పోరేషన్ చైర్మన్‌గా గోనే సాల్మన్‌రాజును నియమించాలి



**జనగామ కల్చరల్, మార్చి 21 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్‌గా గోనె సాల్మన్ రాజును నియమించాలని జనగామ జిల్లా ఫాస్టర్ల కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ క్రైస్తవులు, దళితుల సమస్యల పరిష్కారంకోసం సాల్మన్‌రాజు నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయనకు పదవిఇస్తే క్రైస్తవలోకానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. చర్చిలనిర్మాణం, సమాధి స్థలాల సమస్యలు, సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూడటంలో ఆయన నాయకత్వం అవసరమని అభిప్రాయపడ్డారు. సమర్థవంతమైన నాయకుడిగా సాల్మన్‌రాజు ఈ పదవికి తగినవ్యక్తి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు రెవ.మోజస్‌కుమార్, జనగామ జిల్లా ప్రేయర్ వారియర్ కునుసోతు భాస్కర్ నాయక్, మూడు నియోజకవర్గాల ముఖ్యకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు



**బచ్చన్నపేట, మార్చి 21 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో రంజాన్ (ఈద్‌ఉల్ ఫితర్) వేడుకలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. అలింపూర్, పోచన్నపేట, చిన్నరామచర్ల, ఇటుకాలపల్లి, కేసిరెడ్డిపల్లి గ్రామంలోని ఈద్గావద్ద ముస్లిం సోదరులు భారీసంఖ్యలో చేరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకలు పోచన్నపేట గ్రామంలో సర్పంచ్ ఫిరోజ్, చిన్నరామచర్ల సర్పంచ్ ఆజాం, ఇటుకాలపల్లి ఉపసర్పంచ్ ఉస్మన్‌పాషా, ఆలింపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ మసూద్, బచ్చన్నపేట ముస్లిం మతపెద్దల ఆధ్వర్యంలో జరిగాయి. నమాజ్ అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఈద్ ముబారక్ తెలుపుకొంటూ ఆలింగనం చేసుకున్నారు.

## పశువు సంపదను పెంపొందించుకోవాలి



**దుగ్గొండి, మార్చి 21, ప్రభాతవార్త**

పశువు సంపదను పెంపొందించుకోవాలని పశువు వైద్యాధికారి బాలాజీ అన్నారు. మండలంలోని చలపర్తి గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటూ వ్యాధి నివారరణకు టీకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం 122 పశువులకు టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోటగిరి భాస్కర్, సిబ్బంది పావని, సిహెచ్ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**కాటారం ఎఫ్.ఆర్.ఓ జాడీ స్వాతి**
**ప్రపంచ అటవీ దినోత్సవం వేళ**
**కాటారంలో మొక్కలు**
**నాటే కార్యక్రమం**
**అటవీ క్షేత్ర కార్యాలయంలో**
**మొక్కలు నాటిన సిబ్బంది**



కాటారం, మార్చి 21, ప్రభాతవార్త

ప్రకృతిని కాపాడుకోవడం ద్వారానే మానవ మనుగడ సాధ్యమని కాటారం అటవీ క్షేత్రాధికారి జె. స్వాతి అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కాటారం అటవీ రేంజ్ కాంప్లెక్స్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్.ఆర్.ఓ స్వాతి మాట్లాడుతూ.. పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించాలన్నా, రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలన్నా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అడవుల విస్తీర్ణం పెంచడం ద్వారానే వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. పర్యావరణాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు సురేందర్, శ్రీనివాస్, వివిధ బీట్ అధికారులు, బేస్ క్యాంప్ వాచర్లు మరియు అటవీ శాఖ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**అంకుషాపూర్ ఉప సర్పంచ్ కర్క ఉమాశంకర్**
**ముస్లిం సోదరులతో కలిసి**
**రంజాన్ సంబరాల్లో పాల్గొన్న ఉప సర్పంచ్**

కాటారం, మార్చి 21, ప్రభాతవార్త



పవిత్ర రంజాన్ (ఈద్-ఉల్ ఫితర్) పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని అంకుషాపూర్ గ్రామంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకున్నారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ముగించుకుని, శనివారం ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ కర్క ఉమాశంకర్ ముస్లిం సోదరులను స్వయంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకుంటూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ..రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దానధర్మాలకు మరియు సోదరభావానికి నిదర్శనం అని అన్నారు. అల్లాహ్ దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నానని తెలిపారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం మత సామరస్యానికి ఒక గొప్ప ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. ముస్లిం సోదరులు ఉప సర్పంచ్ రాక పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాటారంలో లలిత సహస్రనామ పారాయణం

కాటారం, మార్చి 21, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశీస్సులతో జ్ఞానదాత బ్రహ్మ విద్యారిష్ట జక్కా పద్మచే అద్భుతమైన ధ్యాన జ్ఞాన శిక్షణ మరియు లలితా సహస్రనామ పారాయణం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిరమిడ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అనంతుల రమేష్ బాబు అధ్యక్షత వహించగా, పిరమిడ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు గడ్డం రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానదాత జక్కా పద్మ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ



ప్రతిరోజు ధ్యానం చేయడం అలవాటుగా మార్చుకోవాలని ఉపదేశించారు. లలితా సహస్రనామ పారాయణం యొక్క గొప్పతనం వివరిస్తూ, పరా అనగా శక్తి, యానం అనగా ఆత్మ అని, లలితా దేవి యొక్క శక్తిని తెలుసుకోవడమే లలితా సహస్రనామ పారాయణం అని అన్నారు. అమ్మవారు లలితా దేవి ఎక్కడో లేదని మనలోపలే ఉందని, మానవుడు మాధవుడిని బయట వెతుకుతున్నాడు కానీ మాధవుడు మనలోపలనే ఉన్నాడని ఆత్మ బోధ అవగతం చేశారు. అంతరంగంలో ఉన్న అమ్మను తెలుసుకోవాలంటే అనంతమైన ధ్యానం తప్పనిసరి అని, శ్వాస మీద ధ్యాస ఉంచి ధ్యానం చేస్తే సర్వరోగాలు పోయి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని బోధించారు. ప్రసాద వితరణఅనంతరం ఆర్యవైశ్య సంఘం మరియు దాతల సహకారంతో మధ్యాహ్నం ధ్యాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు సరోజమ్మ, మంథని పట్టణ పిరమిడ్ సొసైటీ నిర్వాహకులు సునీత విజయ్ కుమార్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పిరమిడ్ మాస్టర్లు మరియు కాటారం సబ్ డివిజన్ లోని మహాదేవపూర్, మహాముత్తారం, కాటారం, తాడిచర్ల తదితర మండలాలనుంచి అనేకమంది ధ్యానులు, పిరమిడ్ మాస్టర్లు, మహిళలు 300 మంది పాల్గొన్నారు.

## కాటారం సబ్ డివిజన్ ఎంసీపీఫ్ నూతన కమిటీ ఎన్నిక

**క్రైస్తవ సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**నియోజకవర్గ అధ్యక్షుడు ఐతు డేవిడ్**
**శ్రీధర్ బాబు సహకారంతో చర్చిల అభివృద్ధి**

కాటారం, మార్చి 21, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రివైవ్ చర్చిలో మంథని మండల క్రిస్టియన్ పాస్టర్స్ ఫెలోషిప్ నియోజకవర్గ అధ్యక్షుడు ఐతు డేవిడ్ ఆధ్వర్యంలో కాటారం సబ్ డివిజన్ నూతన కమిటీని శనివారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఐదు మండలాలకు చెందిన పాస్టర్ల సమక్షంలో ఏకగ్రీవంగా ఈ ఎన్నిక నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు పప్పుల అబ్రహం, ఉపాధ్యక్షుడు జి. శామ్యూల్, కార్యదర్శి సి. హెచ్. చందు, ప్రధాన కార్యదర్శి ఆరమళ్ళ దైవకృపాకర్, కోశాధికారి ఏకు సతీష్ కుమార్, సహ కోశాధికారి ఎమ్. పీటర్, గౌరవ సలహాదారులు రొద్ద యోహాను, దయాకర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు ఐతు డేవిడ్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. మంథని మరియు కాటారం సబ్ డివిజన్ పరిధిలోని చర్చిల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవుల సంక్షేమం కోసం కమిటీ ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నూతన కమిటీ ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మెయిన్ డివిజన్ ఎంసీపీఫ్ కమిటీ ప్రధాన కార్యదర్శి అశోక్ కన్నూరి, కోశాధికారి ఆరమళ్ళ దైవ కృపాకర్ మరియు కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లను పట్టుకున్న ఆత్మకూరు పోలీసులు

ఆత్మకూరు ప్రభాతవార్త మార్చి 21



ఆత్మకూరు మండలం కామరం గ్రామం లో ఆత్మకూరు పోలీస్ లకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, కామారం గ్రామం వెలుపల ఉన్న వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి, అక్రమ జూదంలో పాల్గొంటున్న వ్యక్తులపై పోలీస్ లు దాడి నిర్వహించారు. ఈ దాడిలో భాగంగా, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు: బొట్ల సిరెందర్, తండ్రి పేరు: సమయ్య, వయస్సు: 40 సంవత్సరాలు, నివాసం: చిన్నకొడపాగొట్టి ముకుల సందీప్, తండ్రి పేరు: సారంగపాణి, వయస్సు: 28 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం, గూడెప్పాడువారి వద్ద నుండి కింది వస్తువులను స్వాధీనం చేసుకున్నారు:52 పేకాట ముక్కలు రూ.1,080/ నగదు రెండు మొబైల్ ఫోన్లు మరియు పోలీసు బృందాన్ని గమనించిన నలుగురు వ్యక్తులు అక్కడి నుండి పారిపోయారు. వారిని ఈ విధంగా గుర్తించారు: తక్కళ్లపెల్లి చిరంజీవి, తండ్రి పేరు: వీరస్వామి, నివాసం: కామారం, బుర్ర చిరంజీవి, తండ్రి పేరు: సారంగపాణి, నివాసం: తిరుమలగిరిబలభద్ర చిరంజీవి, నివాసం, గూడెప్పాడుఉప్పుల రాజు, నివాసం, ఆత్మకూరు, ఘటనా స్థలంలో పంచనామా నిర్వహించారు. మొత్తం ఆరుగురు నిందితులలో, ఇద్దరిని అరెస్టు చేశారు మరియు నలుగురు పరారీలో ఉన్నారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో, జూద చట్టం సెక్షన్ 9(1) కింద, క్రైమ్ నం. 45/2026 గా ఒక కేసు నమోదు చేయబడింది.

## వృత్తిదారులకు బడ్జెట్ పెంచకపోవడం అన్యాయం

**-టీకేవీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అభినాష్**

జనగామ టౌన్, మార్చి 21 ప్రభాతవార్త :



గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీప్రకారం యాట రూ. 25వేల కోట్లు కేటాయిస్తామని వివిధ ఫెడరేషన్, కార్పొరేషన్లకు సంక్షేమ వృత్తుల ఆధునీకరణ, ఉపాధికల్పన నిరుద్యోగ యువతకు ప్రత్యేక ఆర్థికసహకారం, వృత్తిదారుల ఆధునిక టెక్నాలజీతో కూడినటువంటి పనిముట్లు, మండలకేంద్రాలలో సేవాకులవృత్తిదారుల బజార్లు కట్టిస్తామని, ప్రతీజిల్లాలో ప్రత్యేక శిక్షణకేంద్రాలు, విద్య, పెద్దపీట అని చెప్పిన హామీలు రెండేళ్ల కాలంలో ఎక్కడ కూడా ప్రభుత్వం అమలు చేయలేదని తెలంగాణ క్షౌర వృత్తిదారుల సంఘం విమర్శించింది. గత సంవత్సరం సేవా వృత్తిదారులైన నాయిబ్రాహ్మణ, రజకుల ఉచిత విద్యుత్ పథకానికి గత సంవత్సరం కేటాయించిన రూ.250 కోట్ల నిధులు ఖర్చు చేయకపోవడంతో ఉచితవిద్యుత్ పథకానికి బకాయిలు పెరిగి వృత్తిదారులు బిల్లు చెల్లించాలని విద్యుత్ అధికారుల ఒత్తిడి పెరగడంతో తీవ్ర సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సభలలో మంత్రులు వృత్తిదారులని ఆదుకుంటామని మాటల్లో తప్ప బడ్జెట్ కేటాయింపుల్లో లేదని, ప్రభుత్వం పునరాలోచన చేసుకొని కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు.

## హామీలు గాల్లో కేటాయింపులు కాగితల మీదే

# ఏఐఎఫ్‌డిడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ

నర్సంపేట,మార్చి 21,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ మహిళల సంక్షేమానికి తీవ్రమైన అన్యాయం చేసిందని,ఈ బడ్జెట్ పూర్తిగా మహిళా వ్యతిరేక బడ్జెట్ అని దీనిని అఖిల భారత ప్రజాతంత మహిళా సమైక్య (ఏఐఎఫ్‌డిడబ్ల్యూ)రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని అఖిల భారత ప్రజతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు.ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ మహిళల కోసం కేటాయించాల్సిన నిధులు గణనీయంగా తగ్గించబడ్డాయని,మహిళా సంక్షేమ పథకాలకు సరిపడా నిధులు కేటాయించకుండా,కేవలం ప్రకటనలకే పరిమితం కావడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని,మహిళల ఉపాధి,ఆరోగ్యం,భద్రత,విద్య వంటి కీలకరంగాల్లో స్పష్టమైన ప్రణాళికలు లేకపోవడం ఈ బడ్జెట్ వైఫల్యాన్ని బయటపెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర మొత్తం బడ్జెట్‌లో మహిళలకు కేటాయించిన భాగం సుమారు 8 -10 మాత్రమేనని, ఇది జనాభాలో మహిళలు దాదాపు 50 ఉన్న నేపథ్యంలో చాలా తక్కువని,మహిళా మరియు శిశు సంక్షేమ శాఖకు కేటాయింపు గత సంవత్సరం తో పోలిస్తే పెరుగుదల కేవలం 3 -5 మాత్రమేనని,ఇది ద్రవ్యోల్బణం కంటే కూడా తక్కువని అన్నారు. మహిళల భద్రత కోసం కీలకమైన షీ టీమ్స్,పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కేటాయింపులు తగ్గడం గమనార్హం అన్నారు.ఆంగన్‌వాడీ, ఆశా వర్కర్ల వేతనాల పెంపు గురించి స్పష్టమైన ప్రస్తావన లేకపోవడం మహిళా కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతుల క్షేత్ర ప్రదర్శన



నల్లబెల్లి, మార్చి 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు పై ప్రత్యేక దృష్టి సాధించింది దీంతో రైతులకు అవగాహన కల్పించేందుకు ఆయిల్ ఫామ్ సాగుపై క్షేత్ర ప్రదర్శన నేపథ్యంలో సిద్దిపేట జిల్లా నర్మేట గ్రామంలోని ఆయిల్ ఫామ్ సాగుతో పాటు పామాయిల్ గింజల నుండి ఇంధనాన్ని తీసే కర్మాగారాన్ని సైతం సందర్శించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖ ద్వారా చేపట్టింది.నర్మెట గ్రామంలోని పామాయిల్ పంట సాగుపై రైతులకు ఆర్థిక స్వాలంబనతోపాటు సాగు శ్రమ తగ్గింపు పై అవగాహన కల్పించారు.నల్లబెల్లి మండలం నుండి నల్లబెల్లి మండల కేంద్రం కొండాయలపల్లి.శనిగరం,ముచింపుల, రేలకుంట, నందిగామ, మేడపల్లి,రామతీర్థం గ్రామాల రైతులు సుమారు 250 మంది ఈ క్షేత్ర ప్రదర్శనకు శనివారం బయలుదేరారు.వీరి వెంట వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇన్చార్జి సీఈవో ఎల్లన్న తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి,మార్చి 21,ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన ఒరుగంటి శంకరయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి ప్రార్థివదేహానికి స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు పూలమాల వేసి నివాళులర్పించారు.మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.అనంతరం రూపాయలు 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ పరామర్శలో నాయకులు ఒరుగంటి అశోక్,బండారి రాము,మంద నర్సయ్య, చెప్పాలా రాజిరెడ్డి,బండారి రమేష్,ఒరుగంటి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నల్లబెల్లి,మార్చి 21,ప్రభాతవార్త

చిన్ననాటి కాలంలో తమతో చదువుకున్న స్నేహితురాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థికసాయం అందజేసి ఆపదలో ఆత్మీయులుగా నిలిచారు.2002-03లో నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వారితో పాటు విద్యను అభ్యసించిన శంషాబాద్ గ్రామానికి చెందిన కొలిపాక విజయ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న పూర్వ స్నేహితులు శనివారం గ్రామానికి వెళ్లి బాధితకుటుంబాన్ని పరామర్శించారు.రూ.30వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముత్యాల రాజేందర్,రామిని నాగరాజు,పెరుమాండ్ల శ్రీనివాస్,ఎస్.అశోక్, పులిగుజ్జుల రాజు, మామిడి రాజు,పప్పు రేణు, తండా సంపత్,బి.సుమలత, పి.సుమలతతో పాటు పలువురు స్నేహితులు ఉన్నారు.

# ఉప్పరపల్లిలో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



చెన్నారావుపేట,మార్చి 21,ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శనివారం సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టే నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ చిలపాక అనిత మొగిలి,ఉప సర్పంచ్ మంత్తుర్తి అన్వేష్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో రోడ్లపై నీరు రాకుండా ఉండడానికి ముందస్తు చర్యలో భాగంగా గ్రామంలో అవసరమైన చోట్ల సైడ్ డ్రైనేజీ నిర్మాణాలు చేస్తున్నామన్నారు.గ్రామ అభివృద్ధి లక్ష్యంగా రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్థానికులు కొల్లూరి మల్లయ్య,కుక్కల మమతసంభారాజు, అనిల్, బిక్షపతి,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు



తల్లాడ, మార్చి 20, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తల్లాడ, అన్నారుగూడెం గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రార్ధనలు చేయగా, మల్లారం, పినపాక, వెంకటాపురం, బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, మిట్టపల్లి, నూతనకల్, రంగంబంజర్, కుర్నవల్లి, కలకొడిమ, బస్వాపురం గ్రామాల్లో మసీదుల వద్ద ప్రార్ధనలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు, తల్లాడ, మల్లవరం సర్పంచ్‌లు పెరిక నాగేశ్వరరావు, కటికి కిరణ్‌కుమార్‌లు ముస్లిం సోదరుల ఇళ్ళకు వెళ్ళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. పినపాక సర్పంచ్ గుర్రం మాత్రం గ్రామంలోని ప్రతి ముస్లిం సోదరుల ఇళ్ళకు వెళ్ళి శుభాకాంక్షలు తెలిపారు

# యాదగిరిగుట్టలో భారీ వర్షం - భక్తులకు తీవ్ర ఇబ్బందులు

యాదగిరిగుట్ట మార్చి 21 (ప్రభాతవార్త ):



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షం కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం నుంచి మేఘావృత వాతావరణం నెలకొని ఉండగా,సాయంత్రం సమయంలో ఒక్కసారిగా కుండపోత వర్షం కురవడంతో ఆలయ పరిసరాలు పూర్తిగా నీటితో తడిగా మారిపోయాయి. వర్షం కారణంగా గిరిప్రదక్షిణ మార్గాలు, మెట్లు జారుడు మార్గాలుగా మారి భక్తులు నడవడానికి ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలతో వచ్చిన కుటుంబాలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యాయి. ఆలయానికి పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వాహనాల సేవలు వర్షం కారణంగా కొంతసేపు నిలిచిపోవడంతో, భక్తులు దీర్ఘకాలం వేచి చూడాల్సి వచ్చింది. ప్రయాణానికి ఆటంకం కలిగింది. వర్షం వస్తే ముందస్తు చర్యలు తీసుకోవడంలో ఆలయ అధికారులు విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తుల కోసం తగిన షెల్టర్లు, రక్షణ ఏర్పాట్లు లేకపోవడం వల్ల చాలామంది వర్షంలో తడిసి ముద్దయ్యారు. ఈ పరిస్థితులపై స్పందించిన భక్తులు,"ప్రతిరోజూ వేలాదిమంది వచ్చే ఇలాంటి ప్రముఖ దేవస్థానంలో కనీస వసతులు కూడా లేకపోవడం బాధాకరం" అని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, ఆలయ అధికారులు వర్షం తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. భారీ వర్షం నేపథ్యంలో యాదాద్రి ఆలయానికి వచ్చే భక్తులు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.

# ఐలయ్యను కలిసిన పద్మశాలి నాయకులు..



రాజాపేట మార్చి 21 ప్రభాతవార్త

రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన పద్మశాలి నాయకులు శనివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసి చేనేత పవర్లూమ్స్ కార్మికుల సమస్యల గురించి వినతి పత్రం అందజేసారు. రఘునాథపురం మాజీ సర్పంచ్ యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్,పవర్ లూమ్స్ త్రిఫ్ట పథకం సమస్య గురించి చేనేత పవర్ లూమ్స్ కార్మికుల రుణమాఫీ ఉచిత కరెంటు గురించి వినతి పత్రం అందజేసి సమస్యను వివరించారు. పవర్లూమ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట పథకం మే 2025 ముగియగా త్రిఫ్ట్ పథకం ముగిసి 10 నెలలు అవుతున్న ఇంకా ప్రారంభం కాలేదని త్రిఫ్ట్ పథకం ప్రారంభం చేసే విధంగా చేనేత జౌళిశాఖ మంత్రి తో మాట్లాడి వెంటనే తిరిగి త్రిఫ్ట్ పథకం ప్రారంభించాలని .త్రిఫ్ట్ పథకం చేనేత కార్మికులకు 8 డిపాజిట్ చేస్తే వారి ఖాతాకు ప్రభుత్వం16 జమ చేయుచున్నదని 1200 జమ చేస్తే 2400 ఇస్తుంది) అదే మాదిరిగా పవర్లూమ్ వారికి జమ చేయాలని కోరారు. అదేవిధంగా ఏపీ లో మగ్గాలకు ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఏప్రిల్ ఒకటి నుంచి ఈ స్కీమ్ అమలు చేయాలని నిర్ణయించిందన్నారు , హ్యాండ్లూమ్స్ ( మగ్గం)కు 200 యూనిట్లు మర మగ్గాలకు 500 యూనిట్ల ఫ్రీ కరెంటు ఇవ్వనుందని, తమిళనాడులో మర మగ్గాలకు750 యూనిట్లు ఫ్రీ గా ఇస్తున్నారని అదేవిధంగా మన తెలంగాణలో కూడా ప్రభుత్వం అమలు చేయాలని చేనేత పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు,ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించి పై సమస్యలు చేనేత మంత్రి తో కమిషనర్ తో చర్చించి అతి త్వరగా అమలయ్యే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపుతామని ఈ సమస్యపై అసెంబ్లీలో గళం విప్పుతామని తెలిపారు ఈ సందర్భంగా బీర్ల కు చేనేత శాలువాతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో రఘునాథపురం మాజీ సర్పంచ్ జిల్లా ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్ నేత, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బింగి రమేష్ నేత, గ్రామ ఉప సర్పంచ్ కలకుంట్ల కళ్యాణి రాజు, పద్మశాలి నాయకులు సామల భాస్కర్ నేత, కటకం గణేష్ నేత, బల్ల మహేష్ నేత,ఎలగందుల శ్రీనివాస్ నేత ,ఆడపు భాస్కర్ నేత, నారాయణ లాలు నేత, బల్ల హరీష్ నేత, గోలి కిరణ్ నేత, చేన్న బాల సిద్ధులు నేత,లు తదితరులు పాల్గొన్నారు

# అత్యద్భుతమైన శిల్ప సంపద రామప్ప దేవాలయం

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త::







ప్రపంచంలో కెల్లా అద్భుతమైన మహా శిల్ప సంపద రామప్ప దేవాలయంలో ఉందని ములుగు జిల్లా జడ్జి సూర్య చంద్రకళ అన్నారు. శనివారం మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవ క్షేత్రం రామప్ప దేవాలయంను జిల్లా జడ్జి సూర్య చంద్రకళ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఈవో ఇమ్మడి భాస్కర్ శాలువాలతో సత్కరించి స్వామివారి శేష వస్త్రాలను బహుకరించారు అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంటాల విజయ్ కుమార్ వివరించారు. రామప్ప దేవాలయం శిల్పాలలో రామాయణ భాగవత మహాభారత ఇతిహాస గాదులను పొందుకొచ్చారని ఇది భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలని వారు కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ వారి బోట్లలో బోటింగ్ చేశారు. వారి వెంట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ మధులిక తేజ, ఎస్సై చల్ల రాజు, ఆర్ ఐ రమేష్, టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, శ్రీకాంత్, అరుణ్, కోర్టు రెవెన్యూ, పోలీస్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు. కాగా ఇదే సందర్భంలో రామప్ప దేవాలయంను దర్శించుకున్న విదేశీయులు రేటా హేంగ్స్బ్ను గిళితి్ఖ రోలండో అలెక్జెరియాస్బ్ను మేక్సికో వారికి ఆలయ చరిత్రను వివరించిన టూరిజం గైడ్ వెంకటేష్ వారి వెంట టూరిస్టు పోలీసులు ఉన్నారు

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

నమాజ్‌లో పాల్గొన్న మల్లంపల్లి ఉపసర్పంచ్ అంకం సురేష్.



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** మల్లంపల్లి మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లంపల్లి ఉపసర్పంచ్ అంకం సురేష్ శనివారం ముస్లిం సోదరులతో కలిసి నమాజ్‌లో పాల్గొన్నారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులకు హృదయ పూర్వకంగా ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ శాంతి, ప్రేమ, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. నెల రోజుల పాటు ఆచరించే ఉపవాస దీక్షలు క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా, పేదలకు చేసే దానధర్మాలు సమాజంలో సామాజిక సమానత్వాన్ని బలపరుస్తాయని అన్నారు. వారితోపాటు యువజన నాయకుడు మొర్రి రాజు యాదవ్, మైనారిటీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

**చిట్యాల, మార్చి 21, ప్రభాతవార్త**

రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింలకు పలు పార్టీలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు జరిగిపోతుల సత్యనారాయణ, కోనేటి ఎల్లయ్య , డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, నాయకులు పందిరి రమేష్, షేపుర్ యాదయ్య, ఎద్దులపురి కృష్ణ, గుండెబోయిన సైదులు, దేశపాక రాజేష్, సిలివేరు శేఖర్, దామనూరి అశోక్, కోసనం అశోక్, ఏనుగు నరసింహా రెడ్డి, దాసరి నరసింహా, సిపిఎం నాయకులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య, షీలా రాజయ్య తదితరులు ఉన్నారు.

## ఐటీడీఏ ఏటూరునాగారంలో ప్రజావాణి గిరివాణి కార్యక్రమం

### .జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 21:** ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఈ నెల 23వ తేదీన సోమవారం ఏటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజావాణి గిరివాణి (గిరిజన దర్బార్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని తమ అర్జీలను సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు



**ప్రభాతవార్త ఏటూరు నాగారం మార్చి 21:** మండల కేంద్రంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . రంజాన్ పర్వదినం సందర్భంగా మండల కేంద్రం లోని తాళ్లగడ్డ ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం జామ మసీదు ఇమామ్ అబ్దుల్ రావుఫ్ , జామ మసీదు అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషా,రజాక్, సర్కార్, అన్ను,సులేమాన్, గీయా, ఆరిఫ్, ఆఫ్రూజ్, అఫ్రిది, మత పెద్దలు గని,సలీం,మహబూబ్ ఖాన్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## బస్టాండ్ పనులు వేగవంతం చేయండి

### మంత్రి సీతక్క



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కేంద్రంలో రూ.4.80 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నూతన ఆర్టీసీ బస్టాండ్ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క పరిశీలించారు.నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించిన మంత్రి, పనుల పురోగతిపై అధికారులతో ఫోన్ ద్వారా సమీక్షించారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఇంజినీర్లు, కాంట్రాక్టర్లకు ఆదేశించారు.ప్రజలకు ఆధునిక సదుపాయాలతో కూడిన రవాణా సౌకర్యాలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. కొత్త బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం వేచిచోట్ల, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ములుగు జిల్లా అభివృద్ధిలో ఈ బస్టాండ్ కీలక పాత్ర పోషిస్తుందని, నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## గిరివాణి, ప్రజావాణికి వేదికగా ఏటూరునాగారం

### సోమవారం నిర్వహించనున్నట్లు తెలిపిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ఈ నెల 23వ తేదీ సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారంలో ప్రజావాణి-గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఈసారి ఏటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల ప్రజలకు సులభంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ అర్జీలను సమర్పించాలని కలెక్టర్ కోరారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరై ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

## మొరాయించిన ఆర్టీసీ బస్సు.



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ లో భద్రాచలం మార్గం లో నడిచే ఆర్టీసీ బస్సు మొరాయించింది చాలాసేపు బస్సు స్టార్ట్ కాకపోవడంతో ప్రయాణికులు దిగి నెట్టవలసి వచ్చింది ఈ ఘటనతో ప్రయాణికులు చాలా ఇబ్బంది పడు తున్నారు పాత బస్సులు వేయడం వల్ల స్థానికులు చాలా ఇబ్బంది పడు తున్నారు ఇప్పటికైనా స్పందించి ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురంలో పాత బస్సులు బదులు కొత్త బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు

# రెండు ఉమ్మడి జిల్లా స్థాయి టోర్నమెంట్ విజేత పాండురంగపురం.

## యువత క్రీడాల్లో ముందుండాలి అండగా నేనుంటా

## యువనేత కుంజా సూర్య

**మంగపేట మార్చి21, ప్రభాతవార్త.** మంగపేట మండలం లోని చుంచుపల్లి గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు, శనివారం చుంచుపల్లి గ్రామంలో గత 5రోజుల నుండి హోరహోరి గా సాగుతున్న ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లాల స్థాయి టోర్నమెంట్ కు ఆర్గనైజేషన్ కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గేమ్స్ కు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ నియోజకవర్గ యువనాయకుడు కుంజా సూర్య ఆశీస్సులతో మొదటి, రెండవ బహుమతి లతో యువత ను ప్రోత్సాహంతో టోర్నమెంట్ ప్రారంభించగా నేటితో తుది దశకు చేరగా



జరిగిన ఫైనల్ మ్యాచ్ లో పాండురంగపురం, చింతగుంట లతో జరుగగా మొదటి బహుమతి పాండురంగపురం రెండవ బహుమతి చింతగుంట మూడవ బహుమతి అమవరం నాల్గవ బహుమతి చుంచుపల్లి గ్రామలు గెలుచుకోగా బహుమతిలకు యువనాయకుడు కుంజా సూర్య ఇవ్వగా ట్రోఫీలతో పాటుగా నగదును అందించిన రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీను యాదవ్ ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సంబశివారావు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, ప్రధాన కార్యదర్శి బడిశా ఆదినారాయణ,కబ్బాక లక్ష్మన్ మద్దెల ప్రవీణ్, పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ ప్రార్ధనలు

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు శనివారం ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వెంకటాపురం మండలానికి చెందిన ముస్లిం సోదరులు వెంకటాపురం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ గోదాం ఆవరణలో ఉదయం సమిష్టిగా ప్రార్థనలు చేశారు. ఈ కార్య క్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చి రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపు కున్నారు. ఇమామ్ సాబ్ మహమ్మద్ రహమాన్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించగా, అనంతరం పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల దృష్ట్యా వెంకటా పురం పోలీస్ అదనపు ఎస్సై ఎం.సాయి కృష్ణ, ఏఎస్ఐ బి.పురుషోత్తం ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ పండుగ సందర్భంగా



ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈదుల్ ఫితర్ వేడుకలను సమన్వయంతో, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ముస్లిం సంఘ పెద్దలు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘ పెద్దలు ఎండి షబీర్, సయ్యద్ హుస్సేన్, షేక్ సన్నీ ,సిద్ధిక్, హమీద్ ,ఖాదర్ ,వలి హైదర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలి

## మాలోత్ గాంధీ బాలాజీ నగర్ సర్పంచ్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**మండలంలో బాలాజీ నగర్ పంచాయతీ పరిధిలోగల రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించాలని సర్పంచ్ మాలోత్ గాంధీ అన్నారు. శనివారం బాలాజీ నగర్ గ్రామంలో రహదారుల నిర్మాణాన్ని మీడియాకు చూపిస్తూ మాట్లాడారు. తాతయ్య పల్లి నుండి బాలాజీ నగర్ వరకు, మూడు కిలోమీటర్ల మీద గతంలో వేసిన బిటి నిర్మాణాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాత్రి వేళల్లో గుంతలలో ప్రయాణం చేయడం ప్రమాదకరంగా ఉందని అన్నారు. అదేవిధంగా బాలాజీ నగర్ నుండి గుండ్ల వాగు చంద్రు తండా గుండా ఏడి కిలోమీటర్ల బీటీ రహదారి వేసినట్లయితే ప్రయాణానికి వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుందని అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అయంలో పాపయ్యపల్లి, బాలాజీ నగర్ గ్రామాల నుంచి చందు తండా వరకు రెండు కోట్ల 73 లక్షల రూపాయల మంజూరైనది. ఆనాడు ఆ గ్రామాలకు వెళ్లే దారిలో ఉన్న కల్వర్టులను పనులు కూడా చేశారు. సుమారుగా ఇంకా ఆరు ఆరు కల్వర్ట్ ల పనులు పూర్తి చేయకుండానే మిగిలిపోయినవి.



దుంపెల్లిగుడం, రాంనగర్, బాలాజీ నగర్,పాపయ్యపల్లి, లక్ష్మీపురం కర్లపల్లి, గ్రామపంచాయతీలలో ఉన్న గ్రామాలకు వెళ్లే రహదారిని అధికారులు సర్వే చేసి సుమారు 6 కోట్ల వ్యవధి అంచన వేశారని ఆయా గ్రామాలలో గ్రామ ప్రజలు అన్నారు. నేటి వరకు మంజూరు కాలేదు. ఈ రోడ్డు పనులు పూర్తి చేస్తే 6 గ్రామపంచాయతీలకు అన్ని గ్రామాల ప్రజలకు రైతులకు ఉపయోగములోకి వస్తుందని గ్రామాల ప్రజలు కోరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో అజ్మీర లక్ష్మణ్, సారయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

## ఈద్గాలలో ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు ..

గోవిందరావుపేట ప్రభాతవార్త పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా శనివారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పసర గ్రామంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పసర 163 వ జాతీయ రహదారి గుండ్ల వాగు పక్కన ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని అలై బలై చెబుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.పసర పోలీసులు ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. శుభాకాంక్షలు తెలిపిన పసర సర్పంచ్ భూక్య సుమలత రంజాన్ పండుగ సందర్భంగా పసరాలోని ఈద్గా వద్దకు చేరుకుని సర్పంచ్ భుక్య సమలత సర్పంచ్, ఉప సర్పంచ్ సప్పిడి సంజనా రెడ్డిలు ఈద్ ముబారక్ తెలిపారు. ప్రార్థన ప్రదేశంలో సర్పంచ్ చేసిన హిందీ ప్రసంగం పలువురిని ఆకట్టుకుంది. అనంతరం ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ, సర్పంచ్ ఉప సర్పంచ్ లు మిఠాయిలు పంపిణీ చేశారు.






# ఈనెల 23న రామప్ప దేవాలయం హుండీ లెక్కింపు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**

ఈనెల 23 సోమవారం రోజున పాలంపేట గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి రామప్ప దేవస్థానం హుండీలు లెక్కింపు జరుగుతుందని దేవాలయం కార్య నిర్వహణాధికారి ఇమ్మడి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మేడారం మరియు మహాశివరాత్రి ల జాతర సందర్భంగా వచ్చిన హుండీల ఆదాయాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు లెక్కింపు జరుగుతుందని సంబంధిత శాఖ అధికారులు హుండీల లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనాలని ఈవో భాస్కర్ కోరారు.

# శ్రీలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి.

**మంగపేట మార్చి21, ప్రభాత వార్త.**



మంగపేట మండలం లోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నర్సింహా స్వామి వారిని శనివారం ములుగు జిల్లా ప్రిన్స్ పల్ డిస్టిక్ జడ్జి సూర్య చంద్ర కళ బంధువులతో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.ముందుగా వారిని ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్.మహేష్ స్వాగతం పలికారు తరువాత వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత వివరించి వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు శేష వస్త్రాలు అందచేసారు ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్ మహేష్ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

# మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**



వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాలలో ఈద్గాల రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం లు అందరూ ఘనంగా ఈద్‌ఉల్‌ఫితర్ నమాజ్ ను ఆచరించారు. తదనంతరం ఒకరినొకరు అలైబలై ఆలింగణం చేసుకున్నారూ. రంజాన్ (ఈద్‌ఉల్‌ఫితర్) పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల (జకాత్) ద్వారా పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌహార్దం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆనందంగా, మత సామరస్యంతో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, దేశంలోని ప్రజలందరూ ఆరోగ్యం, సుఖ సంతోషాలతో పంటలు బాగా పండి అందరు సుభిక్షంగా ఉండాలని అల్లాను వేడుకున్నారు.




# భద్రకాళి అమ్మవారి సేవలో భాగస్వాములైన 17 కుటుంబాలు

**అభినందనలు తెలిపిన కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

మార్చి 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:భద్రకాళి మాడవీధుల నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీకి కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.ఓరుగల్లు ఆరాధ్యదైవం భద్రకాళి దేవాలయ అభివృద్ధి కోసం, మాడవీధుల నిర్మాణం నిమిత్తం తమ స్థలాలను స్వచ్ఛందంగా అప్పగించిన 17 నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున శనివారం న్యూ శాయంపేటలోని డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాలను కుడా కార్యాలయంలో నిర్వహించిన లక్కీ డ్రా ద్వారా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ కలెక్టర్ !! కుడా వైస్ ఛైర్మన్ శ్రీమతి ఛాహత్ బాజ్ పేయి కలిసి పంపిణీ చేయడం జరిగింది. కలెక్టర్ ఛాహత్ బాజ్ పేయి లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా ఇళ్ల



కేటాయింపు ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి దేవాలయ అభివృద్ధి నగరాభివృద్ధిలో అత్యంత కీలకమని, మాడవీధుల నిర్మాణం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కుటుంబాలకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బాధితులకు తక్షణమే గృహ వసతి కల్పించాలనే పట్టుదలతో ఈ ప్రక్రియను వేగవంతం చేశామని ఆయన పేర్కొన్నారు. మాడవీధుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్వాసిత కుటుంబాలకు ఎటువంటి అన్యాయం జరగకుండా, వారికి మెరుగైన వసతులు కల్పిస్తామని, ఆధ్యాత్మిక నగరిగా వరంగల్‌ను తీర్చిదిద్దడంలో ఇదొక గొప్ప ముందడుగని అన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ .. అభివృద్ధికి సహకరించిన బాధితులకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, కుడా ఆధ్వర్యంలో మాడవీధుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ

*మార్చి 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో 56 శాతం ఉన్న బీసీలకి 3.8 శాతం నిధులను కేటాయించి బలహీనవర్గాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరొకసారి మోసం చేసిందని బిసి సబ్ ప్లాన్ సాధన కమిటీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కె. మురళీ మనోహర్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకి తక్కువ నిధులు కేటాయించినందుకు నిరసనగా ఏకశిలా పార్కు నుండి అమరవీరుల స్తూపం వరకు బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీని ఉద్దేశించి ప్రొఫెసర్ కె. మురళీ మనోహర్ మాట్లాడుతూ 2026 27 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి కేవలం 12,511 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించి, ప్రభుత్వం బీసీలకి అన్యాయం చేసిందని అభిప్రాయపడినారు. ప్రతి బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి 20వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా బీసీలను మోసం చేసిందని అభిప్రాయపడినారు. గత మూడు బడ్జెట్ లలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు నిధులు కేటాయించటం లేదని అభిప్రాయపడినారు. ప్రొఫెసర్ ఎం. సారంగపాణి ప్రొఫెసర్ వడ్డే రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో బీసీలకు తక్కువ నిధులు కేటాయించడమే కాదు కేటాయించిన నిధులను కూడా పూర్తిస్థాయిలో ఖర్చు చేయడం లేదని విమర్శించారు. గత బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి 11,405 కోట్ల రూపాయలను కేటాయించి 3000 కోట్ల రూపాయలను కూడా ఖర్చు చేయలేదని అభిప్రాయపడినారు. బీసీ నాయకులు బుట్టి శ్యామ్ యాదవ్, ఎదునూరి రాజ మొగిలి, చందా మల్లయ్య మాట్లాడుతూ బడ్జెట్ లో బిసి, ఎంబీసీ కార్పొరేషన్ల కి వివిధ కుల సమాఖ్య ఫెడరేషన్లకి కేటాయిస్తున్న నిధులలో కూడా ఒక్క రూపాయి



ఖర్చు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకి అన్యాయం చేస్తుందని విమర్శించారు. బడ్జెట్ నిధుల కేటాయింపులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే వైఖరి అనుసరిస్తే భవిష్యత్తులో రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించుకోవాలని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బిసి నాయకులు డాక్టర్ తిరునహరి శేషు, దారబోయిన సతీష్, ప్రొఫెసర్. బెనర్జీ, ప్రొఫెసర్ గోపు.సుధాకర్ తాడిశెట్టి క్రాంతి, గొల్లపల్లి వీరస్వామి విసికె నాయకులు జిలకర శ్రీనివాస్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పల్లెబోయిన అశోక్, జిల్లా అధ్యక్షులు సంపత్ పటేల్,దార జనార్ధన్ గౌడ్,రాజు, చిన్నాల యశ్వంత్ యాదవ్, డేనియల్, వినయ్ చారి, డాక్టర్ కొంగ వీరస్వామి, డాక్టర్ కూరపాటి రమేష్, డాక్టర్ కొంతం కృష్ణ, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ తండు నాగయ్య, డాక్టర్ రమేష్, దాడబోయిన శ్రీనివాస్, పులి శ్రీనివాస్, మల్లేష్ , ధర్మపురి రామారావు పటేల్, చుంచు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు అనంతరం బడ్జెట్ ప్రతులను బీసీ నాయకులు తగలబెట్టారు.

## భద్రకాళి అమ్మవారికి లక్ష మల్లెపూలతో అర్చన

*మార్చి 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవములు మూడవ రోజుకు చేరుకున్నాయి. మూడవ రోజు కార్యక్రమాలలో (దివి: 21032026 శనివారం) భాగంగా



ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపబడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల స ం ద ర్భ ం గా జరుపవలసిన విశేష జ వ హె వూ ర్చ నా బి .షేకములు నిర్వపి ాంచారు. అనంతరం అమ్మవారికి లక్ష మల్లె పూలతో అర్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. శనివారం లక్ష పుష్పా ర్చన కార్యక్రమానికి వరంగల్ ప్రముఖ న్యాయవాది బ ా స ౭ ర వ జ్ఞు ల పురుషోత్తంభవానీ దంపతులు వ్యవహరించారు. శనివారం సెలవుదినం కూడా కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాలయమును సందర్శించిన భక్తులకు సరిపడు ప్రసాదములు, మంచినీటి సౌకర్యం, క్యూలైన్లు తదితర ఏర్పాట్లు ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణకుమార్ రెడ్డి, శ్రీ ఒరుగంటి పూర్ణచందర్, శ్రీమతి గాండ్ల స్రవంతి, బింగి సతీష్ తదితరులు పర్యవేక్షి ంచారు.



## కారు బైక్ ఢీ...ఇద్దరికి తీవ్ర గాయాలు

భీమదేవరపల్లి: మార్చి 21(ప్రభాతవార్త)



:భీమదేవరపల్లి మండలం ముల్కనూరు ఎల్లమ్మ గుడి బ్రిడ్జి వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.బైకు, కారు ఢీకొన్న ఘటనలలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో హుస్నాబాద్ మండలం పోతారం గ్రామానికి చెందిన సంతోష్, రఘుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 సహాయంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చీ

## సీతంపేట లో ఈద్ తోఫాల పంపిణీ

*హసన్ పర్తి, మార్చి 21, ప్రభాతవార్త.*

రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు సీతాంపేట లో కాంగ్రెస్ పార్టీ ఈద్ తోఫాలను పంపిణీ చేశారు. గ్రామంలోని



ముస్లిం సోదరులకు ప్రభుత్వ కానుక ఈదుతూఫాలను పంపిణీ చేయడం పట్ల ముస్లిం సోదరులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు రాజు, రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రణధీర్ రెడ్డి, బిక్షపతి,కాంగ్రెస్ నాయకులు వొళ్లాల క్రాంతి గౌడ్, జంపాల యుగేంధర్, చిర్ర తిరుపతి (నడిపి),గోపురాజు రమేష్ జాడి రాజు, నద్దునూరి కుమార్ పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్. ఎస్.ఐ టీవీఆర్ఎన్ సూరి.

*మంగపేట మార్చి21, ప్రభాత వార్త.*

మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని మంగపేట ఎస్సై టివిఆర్ఎన్ సూరి అన్నారు. శనివారం రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని రాజపేట గ్రామంలో మసీదు కమిటీ అధ్యక్షుడు ఇసాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో ఎస్సై సూరి ముఖ్యఅతిథిగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా వారితో కలిసి ప్రార్థన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింలకు కురాన్ అతి పవిత్రమైందని అలాంటి కురాన్ ఆవశ్యకతమైన సందర్భమే రంజాన్ అని అన్నారు మత సామరస్యానికి నిదర్శనం రంజాన్ పండుగని, రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కట్టిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ ఆధ్యాత్మిక చింతన దాతృత్వం ప్రేమ దయ సుందర భావం ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ముస్లింలందరూ ఐక్యంగా రంజాన్ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, అబ్దుల్ అక్బర్, కౌసర్, ఉమర్, హుస్సేన్, దావూద్, ఎస్డి బడా, మేరాజ్, బోలె, సర్వర్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు



# మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

వర్ధన్నపేట/మార్చి 21 ప్రభాత వార్త

క్రమశిక్షణ, దానగుణం, సోదరభావానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను వర్ధన్నపేట పట్టణంలో శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వర్ధన్నపేట పట్టణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ఈద్‌ఉల్‌ఫితర్ ప్రత్యేక ప్రార్థనల్లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కె.ఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకల్లో పాలుపంచుకున్నారు. అనంతరం పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా తో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి, క్రమశిక్షణతో రంజాన్ జరుపుకోవడం సంతోషకరమని, నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈద్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసి, అవసరమైన సదుపాయాలు కల్పించినట్లు రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మైనార్టీ వర్గానికి కేటాయించిన నూతన గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష ్యమని రంజాన్ పండుగ సందర్భంగా ఒక పేద కుటుంబాన్ని కొత్త ఇంట్లోకి పంపడం ఎంతో తృప్తినిస్తోంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, అధికార ప్రతినిధి శేఖర్ రావు, వైస్ చైర్మన్ శిభారాణి రాజేందర్, కౌన్సిలర్స్ పాపారావు, దేవేందర్, వాణి కుమారస్వామి, సర్పంచ్ లు రాజు, యాకయ్య, పట్టణ, మండలాధ్యక్షులు మైస సురేష్, ఎద్దు సత్యం, అన్వర్, ఈగ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## ఇల్లందలో ఘనంగా రంజాన్ వేడుకలు

### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

### తెలిపిన సర్పంచ్ బేతి సాంబయ్య

వర్ధన్నపేట/మార్చి 21 ప్రభాత వార్త



మండలంలోని ఇల్లంద గ్రామంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఇల్లంద గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య పాల్గొని ముస్లిం సోదరులకు హృదయపూర్వక ఖఈద్ ముబారక్ఖ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బేతి సాంబయ్య మాట్లాడుతూ పండుగలు మనుషుల మధ్య సోదరభావాన్ని, ప్రేమాభిమానాలను, ఐక్యతను పెంపొందిస్తాయని, రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శమని గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఇలాగే కలిసిమెలిసి ఉంటూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో ముస్లిం మత పెద్దలతో పాటు, సహృదయ వృద్ధాప్య ఆశ్రమ నిర్వాహకులు చోటే, గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం అందరూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ప్రతీ ఇంటిపై కాశాయం జెండా ఎగురవేయాలి

### బిజెపి సీనియర్ నాయకులు చిలువేరు రాజేందర్

వరంగల్ సిటీ మార్చి 21 ప్రభాతవార్త



ప్రతీ ఇంటిపై కాషాయం జెండా ఎగుర వేసినప్పుడే హిందూ ధర్మం నిలబడుతుందని వరంగల్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు చిలువేరు రాజేందర్ పిలుపునిచ్చారు. శ్రీరామ నవమి సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్లో ఇంటింటికి కాషాయం జెండా ఆవిష్కరణకు శ్రీకారం చుట్టారు. అనంతరం నగర ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి హనుమంతుని పతాకాన్ని నిలబెట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మం నిలబడాలంటే హిందూ వాదం కోసం ప్రతీ హిందువు పోరాడాలని తన ధర్మం పాటించాలని అన్నారు. రాజకీయంగా సామాజికంగా హిందూ వాధులను ఆదుకోవాలని అప్పుడే హిందూ ధర్మం బ్రతుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు వలుపదాసు అనిల్, గోరంటల హరిబాబు, వేముల రాజు, మంతెన సంతోష్, బోగోజు సాయిరాం, కరీమాబాద్ మండల్ ప్రధానకార్యదర్శి వంచనగిరి రాజు, వంచనగిరి సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదినాన ముస్లిం సోదరులకు ఈద్ కా తోఫా లను అందించిన ముఖ్యమంత్రి

గీసుగొండ ప్రభాతవార్త.

ఈరోజు శాయంపేట(హ) గ్రామంలో రంజాన్ పండగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఖఈద్ కా తోఫాఖ లని ముస్లిం సోదర, సోదరిమనులకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య, ఉపసర్పంచ్ ఊరుగొండ అనిత, మాజీ ఎంపీపీ బీమగాని సౌజన్య, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జూల రమేష్, వార్డ్ సభ్యులు గాలి అనిల్, కొంగర సారిబాబు, సుధామళ్ళ పవన్ ,తాళ్లపెల్లి చంద్ర మోహన్, తదితర నాయకులు, కారోబార్ అట్ల కట్ట మల్లు పాల్గొన్నారు.



## భవిష్యత్తుకు భరోసా రాష్ట్ర బడ్జెట్

### సూరం సుధాకర్ రెడ్డి

బయ్యారం, ప్రభాత వార్త, మార్చి 21.



తెలంగాణ శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై బయ్యారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మన ప్రభుత్వ బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునర్జీవనానికి పునాది వేసిందని అన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవడంపై దృష్టి పెట్టారని అందుకే వాస్తవిక దృక్పథంతో బడ్జెట్ ను రూపొందించారని పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ, విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు, రాజీవ్ విద్య వికాసానికి, వైద్య ఆరోగ్య శాఖకు, ఎస్సీ, ఎస్టీ బీసీల సంక్షేమానికి పెద్ద యెత్తున నిధులు కేటాయించిందని, అలాగే ఆరు గ్యారంటీల అమలుకు పద్దులో 50వేల కోట్లు అధిక మొత్తం కేటాయించారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష ్యంగా బడ్జెట్ రూపొందించారని తెలిపారు.. అందుకే విద్య వైద్యం వ్యవసాయ సాగునీటి రంగాల అభ్యున్నతి సంక్షేమ అభివృద్ధిని సహకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు ముందుకు వేస్తుందని సుధాకర్ రెడ్డి అన్నారు.

## చిట్యాలలో ముమ్మరంగా వాహనాల తనిఖీ

చిట్యాల, మార్చి 21 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరంగా చేపట్టారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను అడిగి తెలుసుకుంటున్నారు. అనుమానితులను విచారించి వదిలేస్తున్నారు. ప్రధానంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కు సంబంధించి వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఏఎస్ఐ మధుసూదన్, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్స్ రమణ, మోహన్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా గజ్జెల సురేష్

భీమదేవరపల్లి: మార్చి 21 (ప్రభాతవార్త)



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా గజ్జెల సురేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు హుస్నాబాద్ నియోజకవర్గ అంబేద్కర్ సంఘం ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సంఘం పట్ల ఉన్న నిబద్ధత సేవ దృక్పథాన్ని పరిగణాలకు తీసుకొని ఈ బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా గ్రామంలోని ప్రజలందరినీ కలుపుకొని సంఘాన్ని ముందుకు నడిపిస్తానని ,సమస్యల పరిష్కారానికి సామాజిక చైతన్యానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పెద్దలు అంబేద్కర్ సంఘం సభ్యులు యువజన సంఘాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో అక్రమ పొగాకు విక్రయాలపై ఉక్కుపాదం

### పొగాకు అక్రమ విక్రయదారులకు

### ఎస్ఐ సాయిబాబు హెచ్చరిక

### పిల్లల భవిష్యత్తు కోసం

### సహకరించాలని విజ్ఞప్తి చేసిన ఎస్.ఐ

వర్ధన్నపేట/మార్చి 21 ప్రభాత వార్త




మండల పరిధిలోని విద్యాసంస్థల పరిసరాల్లో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై వర్ధన్నపేట పోలీసులు నిఘా పెంచారు. యువత, ముఖ్యంగా విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా ఉండేందుకు కఠిన చర్యలు చేపట్టనున్నట్లు వర్ధన్నపేట సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. సాయిబాబు తెలిపారు.

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

స్కూళ్లు, కాలేజీల సమీపంలో ఉన్న కిరాణా షాపులు, పాన్ డబ్బాలలో ప్రభుత్వం నిషేధించిన గుట్కా, అంబర్, పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లు విక్రయించడం చట్టరీత్యా నేరమని ఆయన పేర్కొన్నారు. ఈ నిబంధనలను బేఖాతరు చేస్తూ ఎవరైనా అక్రమ విక్రయాలకు పాల్పడితే వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమాజ శ్రేయస్సు దృష్ట్యా, ముఖ్యంగా భావి భారత పౌరులైన విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు సహకరించాలని మీ పరిసరాల్లో లేదా విద్యాసంస్థల వద్ద ఎవరైనా అక్రమంగా నిషేధిత ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను రహస్యంగా ఉంచుతామని మన పిల్లల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని అక్రమ విక్రయదారుల పట్ల పోలీసులు రాజీ పడేదే లేదని వర్ధన్నపేట ఎస్.ఐ ఎన్. సాయిబాబు తెలిపారు.

# రైతులూ నర్మెట్ట గ్రామానికి రండి



**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయశాఖ ద్వారా నిర్వహిస్తున్న రైతుఉత్సవాల్లో భాగంగా ఈనెల 22న సిద్దిపేట జిల్లా నంగనూరు మండలం చెందిన నర్మెట్ట గ్రామంలో ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ సందర్శన, రైతుభరోసా నిధుల విడుదల కార్యక్రమానికి జిల్లా నుండి పెద్దసంఖ్యలో రైతులు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే మన జనగామ జిల్లా నుండే కాకుండా పలు ఇతర జిల్లాల నుండి నర్మెట్టలో వ్యవసాయ అనుబంధ శాఖలు ఏర్పాటు చేసిన వివిధ ఎగ్జిబిషన్, స్టాల్స్‌ను గతమూడు రోజులుగా పలువురు రైతులు సందర్శిస్తున్నరన్నారు. ఐతే ఈనెల 22న ముఖ్యమంత్రి సమక్షంలో రైతు భరోసా నిధుల విడుదల కూడా జరుగుతున్న సందర్భంగా మన జిల్లా నుండి కూడా రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని, అందుకు సంబంధించి వ్యవసాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారన్నారు. జిల్లాలోని 12మండలాల నుండి 39ప్రత్యేక ఆర్టీసీ బస్సులలో రైతులు ఈ కార్యక్రమంలో హాజరు కావడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. అదేవిధంగా జిల్లాలో గల 1,98,072 మంది రైతులకు తొలి విడతగా ఒకఎకరం వరకు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆయిల్ పామ్ రైతులు, మహిళా రైతులు, యువ రైతులు, అభ్యుదయ రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని కలెక్టర్ కోరారు.

# మల్టీపర్పస్ వర్కర్లను తొలగించే అధికారం నూతన పాలకవర్గానికి లేదు



**బచ్చన్నపేట, మార్చి 21 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న ఉద్యోగుల(మల్టీ పర్పస్ వర్కర్లు)ను తొలగించే అధికారం నూతనంగా వచ్చిన సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు లేదని పంచాయతీ రాజ్ కమీషనర్ ఆదేశాలు జారీచేశారని పంచాయతీ ఉద్యోగుల సంఘం జేఏసీ జనగామ జిల్లా అధ్యక్షులు మల్లాచారీ, జేఏసీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి జనగామ జేఏసీ జిల్లా కార్యదర్శి మురళి, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపర్తి రాజు శనివారం ఒక ప్రకటన విడుదల చేసినట్లు తెలిపారు. ఎలాంటి కారణాలు లేకుండానే ఎంపీడబ్ల్యూ కార్మికులను తొలగిస్తూ, కొత్త వారిని నియమిస్తున్నట్లు తీర్మాణాలు చేసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో కమీషనర్ దృష్టికి తీసుకెళ్లామని, వారు వెంటనే శుక్రవారం సాయంత్రం ఉత్వర్వులు జారీ చేశారన్నారు. బహుళ ప్రయోజన కార్యకర్తలను తొలగించే అధికారం పాలక వర్గాలకు లేదని స్పష్టం చేశారని తెలిపారు. వారికి వేతనాలు అందించే విషయంలో స్పష్టమైన వైఖరి అవలంబించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారన్నారు. ఎంపీడబ్ల్యూ వర్కర్ల వివరాలన్నీ ఈ పంచాయతీ వెబ్సైట్, ఐఎఫ్ఎంఐఎస్ నమోదు చేయడం జరిగిందని స్వయంగా కమీషనర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారని వారు తెలిపారు. జనగామ జిల్లాలో కొందరు అత్యుత్సాహంతో ఎంపీడబ్ల్యూలను తొలగించినట్లు తీర్మాణాలు చేసి జిల్లా కలెక్టర్, డీపీవోలకు పిర్యాదు చేసినట్లు తమకు సమాచారం వచ్చిందని, ఆది సరైన పద్దతి కాదని వారు సూచించారు. కార్మికులను ఆకారణంగా తొలగించే పద్ధతికి స్వస్తి పలుకాలని వారు కోరారు. పై సూచనలను నిర్లక్ష్యం చేసిన వారిపై తీవ్రంగా పరిగణించి సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమీషనర్ ఉత్వర్వుల్లో పేర్కొన్నారని వారు వెల్లడించారు. వారివెంట నాయకులు గూడూరుభాస్కర్, కాళ్ల ప్రబాకర్, కొమురెల్లి శ్రీనివాస్, మల్లేశ్, బాల్‌నర్సయ్య, రమేశ్, పాషా, నాగయ్య, బాబుగౌడ్, వెంకన్న, రామచంద్రం, శ్రీశైలం పాల్గొన్నారు.

# టెక్నికల్ అసిస్టెంట్ - మల్టీటాస్కింగ్ స్టాఫ్ పోస్టులకు అర్హుల ఎంపిక

**- అత్యంత పారదర్శకంగా ప్రక్రియ ప్రారంభం**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ**





**జనగామ టౌన్, మార్చి 21 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనగణన - 2026 కోసం జిల్లాలో కాంట్రాక్టు ప్రాతిపదికన 16టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు, 1 మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టుకు గతవారం రోజుల క్రితం జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులకు గాను మొత్తం 243మంది దరఖాస్తు చేసుకోగా, అందులో భాగంగా మెరిట్ ఆధారంగా తీసుకొని 84మంది అభ్యర్థులకు శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నైపుణ్య పరీక్ష (స్కిల్‌టెస్ట్) నిర్వహించామని తెలిపారు. ఈ నైపుణ్య పరీక్ష లో ఉత్తమ మార్కులతో ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించిన వారిని పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని స్పష్టం చేశారు. అదేవిధంగా మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టుకు గాను మొత్తం 52మంది దరఖాస్తు చేసుకోగా, అందులో భాగంగా 1:6 రేషియోలో మెరిట్ ఆధారంగా తీసుకొని 6మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, అలాగే వారి ఇంటర్, పదవ తరగతి మార్కులను పరిశీలించి, పారదర్శకంగా ఒకరిని ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి (ఇంచార్జి)రవికాంత్, సీపీఓ చిన కోట్యానాయక్, సూపరింటెండెంట్ ఫణి కుమార్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల వినూత్న నిరసన

**- శ్రీహరి బొమ్మకు పార్టీ కండువాకప్పి వినతిపత్రం అందచేత**



**చిల్పూర్, మార్చి 21 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం మల్కాపురం నరగామంలో శనివారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆధ్వర్యంలో వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల సమస్యల గురించి వేదిలేసి మొక్కల గురించి మాట్లాడటంపై మల్కాపూర్ మహిళలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హ్యామీలను అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు కడియం శ్రీహరి బొమ్మకు పార్టీ కండువాకప్పి నిరసన వ్యక్తంచేస్తూ వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఇస్తానన్న రూ.2500 గురించి ఎందుకు మాట్లాడటం లేదని శీహరిని బొమ్మను పట్టుకుని మహిళలు నిలదీశారు. ఆడబిడ్డలు పెళ్లి చేసుకుంటే ఇస్తానన్న తులం బంగారం, రైతు భరోసా గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సమయంలో మల్కాపూర్ గ్రామాన్ని మండలం చేస్తానని హామీ ఇచ్చిన సంగతి గుర్తుచేశారు. మల్కాపూర్ గ్రామాన్ని మండలం చేయడాన్ని మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లాయూత్ అధ్యక్షులు కేశిరెడ్డి రాకేష్ రెడ్డి, జనగామ యాదగిరి, రంగుహరీష్, రవిచంద్ర, అలుగు అశోక్ తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## రామాలయం బ్రహ్మోత్సవాలకు పరపతిసంఘం విరాళం



**బచ్చన్నపేట, మార్చి 21 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో ప్రతీఏటా నిర్వహించే శ్రీ రామనవమి వేడుకలలో భాగంగా ఈ సంవత్సరం రామాలయం శ్రీ సీతారాములు వారి కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా రామాలయానికి శనివారం పరపతి సంఘం తరుపున రూ.70వేల నగదును విరాళంగా అందచేసినట్లు ఆలయపూజారి హన్మంతరావు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయానికి గత 15సంవత్సరాల క్రితం వేసిన కలర్లు వెలిసిపోవడంతో ఈ సంవత్సరం కలర్లు వేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, రామాలయంకి కలర్స్ వేయడానికి సుమారు రూ.2లక్షలు ఖర్చు అవుతుందని, అందుకు రామాలయం ఆలయంలో నిర్వహించే పరపతి సంఘం చిట్టి నుండి రూ.70వేలు ఇవ్వడానికి చిట్టి సభ్యులు ముందుకు రావడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా ఆ డబ్బులను పూజారి హన్మంతరావుకు శనివారం అందచేసినట్లు పరపతి సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పరపతి సంఘం సభ్యులుతాటికొండ రామాంజనేయులు, వేముల లక్ష్మణ్‌గౌడ్, కోడూరి శివకుమార్ గౌడ్, వేముల సంపత్‌కుమార్, మల్ల సిద్దిరాములు, మిన్నలాపురం సిద్దార్థ, కలకుంట్లస్వామి, పాతకోటి సత్యం, అంబాలా ప్రభాకర్, గుండోజు విష్ణు, కుచన బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాలో ఘనంగా రంజాన్ వేడుకలు



**నర్మెట, మార్చి 21 ప్రభాతవార్త :**

నర్మెట్ట మండలకేంద్రంలో ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ వేడుకలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. నెలరోజులపాటు అత్యంత కఠినమైన ఉపవాస దీక్షలు పాటించిన ముస్లిం సోదరులు దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో విరాజిల్లాలని ప్రార్థించారు. అన్నివర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉండటమే ఈ పండుగ అని ఆర్.టి.ఐ ఆక్టివిస్ట్ మొహమ్మద్ తఫ్జీల్ అన్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అలీముద్దీన్ గౌస్, రజాక్ జైరుద్దీన్ గౌస్, సలీం ఖాజామియా, అజార్, జిలాని, తన్వీర్, రఫీ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

**బచ్చన్నపేట, మార్చి 21 ప్రభాతవార్త :**



తోటి స్నేహితుడు కుటుంబానికి పూర్వవిద్యార్థుల ఆర్థిక సహాయం అందించారు. మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన అన్నెబోయిన చంద్రమౌళి ఆరోగ్య కారణాలవల్ల మరణించడం జరిగింది. పడమటికేశ్వపూర్ ప్రభుత్వ పాఠశాల చెందిన పూర్వవిద్యార్థులు రూ.24,500తో పాటు 50కిలోల బియ్యాన్ని కొన్నే బాలనర్సు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సందీప్, ఉపసర్పంచ్ శ్రీకాంత్, చొక్కం యాదగిరి, చొక్కం శ్రీశైలం, శ్రవణ్‌కుమార్, ప్రసాద్, రాజు, బాలనర్సు, రామ్‌నర్సు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నర్సంపేట, మార్చి 21, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు శివారులోనీ ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు ఆహ్వానం వరకు పవిత్రమైన రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు, ప్రార్ధనలు మనసును పవిత్రం చేసుకోవడానికి, మంచి మార్గంలో నడవడానికి దోహదపడతాయని అన్నారు. మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యా అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. కులమతాలకు



అతీతంగా, నిరుపేద ముస్లింలకు అత్యధిక ఇంద్రమ్మ ఇండ్లను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ముస్లిం సోదరులు చేసే ప్రతి ప్రార్ధనకు అల్లాహ్ ఆశీస్సులు లభించి, అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఈద్గా నందు 50 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించబడిన



సిసి రోడ్డు, సిసి ఫ్లాట్ ఫామ్ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని వారు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ అనుబంధ సంఘ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది :ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట, మార్చి 21, ప్రభాతవార్త

అల్లాను నమ్ముకొని ఆరాధించే ముస్లింలందరికి రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు నర్సంపేట శాసనసభ్యులు మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చేరుకొని స్థానిక మజీద్ వద్ద ముస్లిం సోదరులతో కలిసి వేడుకల్లో పాల్గొని ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు, ప్రార్ధనలు మనసును పవిత్రం చేసుకోవడానికి, మంచి మార్గంలో నడవడానికి దోహదపడతాయన్నారు. ముస్లిం సోదరులు చేసే ప్రతి ప్రార్ధనకు అల్లాహ్ ఆశీస్సులు లభించి, అందరి జీవితాల్లోఆనందం, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని వారు ఆకాంక్షించారు. అలాగే రంజాన్ పర్వదిన వేడుకలు మండలంలో భక్తిశ్రద్ధలతో జరిగాయి. 41 రోజులపాటు ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలంతా నెలవంక కనిపించడంతో దీక్షలు ముగించారు ఉదయమే మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి పిల్లాపాపలు కుటుంబ సభ్యులతో వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్, గ్రామ సర్పంచ్ ధారా రంజిత్, ఉపసర్పంచ్ యూత్ అధ్యక్షుడు బండి హరీష్, జిల్లా బ్లాక్ మండల నాయకులు, ముస్లిం మైనారిటి మత పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా చెన్నారావుపేటలో జరిగిన కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ కమిటీ మండల అధ్యక్షుడు ఎండి ఆయుమ్, మజీద్ హీమమ్, అనితుర్ రహమాన్, ఎండీ రఫీ, బాసు, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు కనీస వేతనం ఇవ్వాలి

-పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

-పట్టణంలో ఆశాలు భారీ ప్రదర్శన

-ప్రభుత్వ స్పందించకుంటే నిరవధిక సమ్మె చేస్తాం




నర్సంపేట, మార్చి 21, ప్రభాతవార్త

ఆశాలకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కనీస వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామీణ ఆశా వర్కర్స్ యూనియన్ (బిఆర్‌టియు అనుబంధ) సంఘం ఆధ్వర్యంలో శనివారం నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ అమరవీరుల స్థూపం వరకు ఆశా వర్కర్లు భారీ ప్రదర్శన నిర్వహించి అమరవీరుల స్థూపం దగ్గర రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు, ఆశాల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా, మేనిఫెస్టోలో పెట్టిన 18 వేల రూపాయల వేతనం ఫిక్స్‌డ్‌గా ఇస్తామని చెప్పి మాట తప్పిందని ఆశ వర్కర్లు రెండు సంవత్సరాలుగా వేచి చూసి మూడు బడ్జెట్లో ప్రవేశపెట్టాక ప్రభుత్వం మీద నమ్మకం పోయి రోడ్ల మీదికి వచ్చారని ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆశాల సమస్యలపై అసెంబ్లీలో చర్చించి నిధులు కేటాయింపు చేయాలని పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని పారితోషికంలో లేనటువంటి పనులను ఆశాలతో వైద్య అధికారులు చేపిస్తున్నారని జాబ్ చార్ట్ ప్రకారం పనులు చేపించాలని లేదంటే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని మంగళవారం రోజున కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని అయిన స్పందించకపోతే అసెంబ్లీ ముట్టడి చేసి నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత, జిల్లా కార్యదర్శి న ం ద . య , న ా య ి ం క ి ల ం సాలమ్మ, సంధ్య, అనిత, వసుమతి, రామ సునీత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి



నర్సంపేట, మార్చి 21, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మొండి చెయ్యి చూపిందని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య (ఏఐఎఫ్‌డిఎస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మార్త నాగరాజు అన్నారు. అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ 3,24,234 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించింది కేవలం 26,674 కోట్లే అని అన్నారు. 2026-27 ఆర్థిక సంఘం కేటాయింపులలో విద్యారంగానికి బడ్జెట్లో కేటాయించిన నిధులు 8.22 మాత్రమేనన్నారు. 2025-26 ఆర్థిక సంఘంలో 7.6 కేటాయించగా ఈ సారి ఆ కేటాయింపులు 8.22 మాత్రమే ఈ రెండు బడ్జెట్లలో వ్యత్యాసం కేవలం 0.6 మాత్రమేనన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 నిధులు కేటాయిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ 18 నిధులు కేటాయించాలని నివేదిక ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి ప్రసంగాల్లో సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని తేటతెల్లం అవుతుందని అన్నారు. ఈ పద్దులలో కేటాయించిన కేటాయింపుల్లో 80 పైగా కేవలం జీతలకే సరిపోతుంది మీరు అంటున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలే కానీ విద్యామిషన్ నివేదిక అంటున్న తెలంగాణ పబ్లిక్ పాఠశాలలే కానీ ఎలా ఏర్పాటు చేస్తారని అన్నారు. ఇబ్బడి ముబ్బడిగా విద్యార్థుల స్కాలర్షిప్ లే పెండింగ్లో ఉన్న పరిస్థితి తెలిసిందే విద్యార్థులు సర్టిఫికెట్లు తెచ్చుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు మౌలిక సదుపాయాలు లేక ప్రాథమిక పాఠశాలలు నుండి యూనివర్సిటీల వరకు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బడ్జెట్లో విద్యకు నామమాత్ర కేటాయింపులు చేయడం. విద్యావ్యవస్థను సమూలంగా అభివృద్ధి అనేది ముఖ్యమంత్రి పెదవుల్లో తప్ప ఆచరణలో విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేస్తున్నది అని తేటతెల్లం అవుతుంది అని అన్నారు. కావున ఈ బడ్జెట్‌ను ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా కమిటీ నుండి వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ క ా ం య ్ ( క ి వ ం ం ల ో రాకేష్, వంశి, అజయ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట, మార్చి 21, ప్రభాతవార్త

వివిధ కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న నియోజకవర్గానికి చెందిన 300 మందికి శనివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చెక్కులను అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 300 మందికి 1కోటి 10లక్షల చెక్కులను అందించినట్లు తెలిపారు. పెద్ద మొత్తంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్, మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు రాజేందర్, కౌన్సిలర్ పొన్నం నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కొండంత అండగా సీఎం సహాయ నిధి

**భూపాలపల్లి, మార్చి 21, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని మంజూరు నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి టౌన్ , రూరల్ మండలంకు చెందిన 63 మంది లబ్ధిదారులకు 17,45,000/ రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను, గణపురం మండలంలోని 58 మంది లబ్ధిదారులకు 23,96,000/ రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, రేగొండ మరియు కొత్తపల్లి గోరి మండలాల్లో 88 మంది లబ్ధిదారులకు 28,44,000/ రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు భూపాలపల్లి



శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న నిరుపేద కుటుంబాలకు ఈ నిధి ఎంతో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా అత్యవసర వైద్య చికిత్సలు, ప్రమాదాలు, ఇతర అత్యవసర అవసరాల సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని వినియోగించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఇళ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటూ ఇళ్లు కట్టిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**భూపాలపల్లి, మార్చి 21, ప్రభాతవార్త**



ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గ వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొని, వారికి ఆలయ్‌బలాయ్ ఇచ్చి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిం మైనారిటీ సోదరుల కోసం మైనారిటీ స్కూళ్లు స్థాపించి ఉచిత విద్యను అందించారని గుర్తుచేశారు. మైనారిటీ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడు కేసీఆర్ గారని తెలిపారు. ఇలాంటి ఆనందంగా జరుపుకోవాల్సిన పవిత్ర రంజాన్ పండుగను ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో యుద్ధ వాతావరణం, ఆందోళనకర పరిస్థితుల మధ్య జరుపుకోవాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు. అల్లా దయతో అగ్రరాజ్యాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం తొలగిపోవాలని ప్రార్థించారు. అలాగే ఏకత్వంలో భిన్నత్వం సూత్రాన్ని పాటిస్తూ ప్రజలంతా కలిసిమెలిసి సఖ్యతతో జీవించాలని ఆకాంక్షి ంచారు.

## చిట్యాలలో ఘనంగా రంజాన్ వేడుకలు

**చిట్యాల, మార్చి 21 ప్రభాతవార్త:**

చిట్యాల లో ఘనంగా పవిత్ర రంజాన్ పండగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కౌసర్ ఏ మసీదు ఆవరణలో ఈదుగా మైదానంలో ముస్లిం సోదరులందరూ ఆనందోత్సవాల మధ్య పవిత్ర రంజాన్ ను జరుపుకున్నారు. సమావేశంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం 30 రోజులపాటు కటోరమైన ఉపవాస దీక్ష చేపట్టి శనివారం దీక్ష విరమించాలని పేర్కొన్నారు. ఈద్గాలో సమాజ్ ప్రార్ధన చేసుకొని , స్నేహితులు ఆప్తులు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలాయి బలాయి తీసుకున్నారు. సమావేశంలో మజీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అజ్మత్ మియా, హైదర్ పాషా, ఉపాధ్యక్షుడు షఫీ పాషా, జాయింట్ సెక్రెటరీ అక్బర్, కోశాధికారి హుస్సేన్ అరిఫ్, సాజిత్, మహమ్మద్ అల్లి పాషా, తిరుమలాపూర్ హైమద్, నవాబుపేట గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## బాధితురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

**మెగుళ్లపల్లి, మార్చి21, ప్రభాత వార్త:**



మండల కేంద్రానికి చెందిన పడిదల సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా విషయాన్ని తెలుసుకున్న భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి శనివారం బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మాజీ జడ్పీటీసీ, పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుడిమల్ల రమేష్, రాస ప్రశాంత్, రావిశెట్టి రమేష్, దేవునూరి కుమారస్వామి, కుటుంబ సభ్యులు పడిదల స్వామిరావు, దేవేందర్ రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ సతీష్ ను కలిసిన బి ఆర్ ఎస్ నాయకులు

**చిట్యాల మార్చి 21 ప్రభాతవార్త :**



నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై పోచంపల్లి సతీష్ ను బి ఆర్ ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిశారు. అనంతరం ఎస్సై పోచంపల్లి సతీష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, నాయకులు పాండ్రాల వీరస్వామి, జెట్టి కుమార్, మేడిపల్లి శ్రీనివాస్, చిలుముల రమణాచారి, గాజే అశోక్, శ్రీనివాస్ నాయక్, కుమార్, రాజు, సుస్రుత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**భూపాలపల్లి, మార్చి 21, ప్రభాతవార్త**



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. శనివారం భూపాలపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంఘటిత అసంఘటిత రంగంలోని కార్మిక వర్గంపై ఉక్కు పాదం మోపడంతోపాటు కార్మిక సంఘాలను సైతం కొనసాగించే పరిస్థితి లేకుండా చట్టాలను రూపొందించడం జరిగిందన్నారు.130 ఏళ్ల గొప్ప చరిత్ర కలిగిన సింగరేణిలో అపారమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, సింగరేణి సంస్థకు బొగ్గు ఉత్పత్తి చేయగలిగిన శక్తి సామర్థ్యాలు సాంకేతిక పరిజ్ఞానం ఉందని అందువల్ల బొగ్గు గనులను అమ్మకానికి పెట్టడం మానుకొని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే వేలం లేకుండా అప్పగించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న 30 వేలమంది కాంట్రాక్ట్ కార్మికుల కు జేబీసీసీఐ నిర్ణయించిన హై పవర్ వేతనాలు అమలు చేయించాలని,కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ చేయాలనీ, దేశవ్యాప్తంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక కార్పొరేట్ సంస్థల అనుకూల నాలుగు లేబర్ కోడ్ లను సింగరేణిలో అమలు చేయవద్దని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను తెలంగాణ రాష్ట్రంలో సింగరేణిలో అమలు చేరాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని కోరారు.సింగరేణిలో అపరిస్కృతంగా ఉన్న కార్మిక సమస్యలు పరిష్కారమయేంత వరకు. సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని ఐక్య ఉద్యమాల ద్వారానే కార్మిక సమస్యలు పరిష్కరించ బడతాయని రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్‌పిలుపునివ్వడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం అందుకున్న జన్నె యుగేందర్

**చిట్యాల, మార్చి 21 ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలో ఉగాది పండుగ ను పురస్కరించుకుని వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాల ప్రధాన ఉత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో రంగస్థల నటుడిగా, జానపద ఉద్యమ గాయకుడిగా గత 20 ఏళ్లుగా కళారంగంలో ఉంటూ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేస్తు, షార్ట్ ఫిలిమ్స్, నాటకాలు ప్రదర్శిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న జన్నె యుగేందర్ సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం ప్రదానం చేశారు.ఈ అవార్డును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు , జిల్లా ఎస్పీ సిరి శెట్టిసంకీర్త్ ల చేతుల మీదుగా అందజేశారు.జన్నె యుగేందర్ రంగస్థల కళాకారుడిగా తన అద్భుత నటనతో పాటు, జానపద గాయకుడిగా అక్షరాస్యత, కుటుంబ నియంత్రణ, ఎయిడ్స్, బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు, ఆడపిల్లల పై జరుగుతున్న వివక్షత, విద్య, వైద్యం, అంటరానితనం, సేంద్రియ వ్యవసాయం, డ్రగ్స్, గంజాయి నిర్మూలన ల తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల పైన పాటలు , నాటకాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్యం చేశారు. కళారంగంలో ఆయన చేస్తున్న కృషిని గుర్తించి ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందజేయడం విశేషం.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కళాకారులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తన సేవలను గుర్తించి, అవార్డు ఎంపిక కోసం కృషిచేసిన కళాకారులకు, జిల్లా మండలాధికారులకు, యుగేందర్ కృతజ్ఞతలు తెలిపారు.



# వనాలతోనే మానవాళి సంక్షేమం

**-డిఆర్ఓలు రమేష్,రవి**

**బయ్యారం,మార్చి21,ప్రభాతవార్త:**




ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా బయ్యారం మండలకేంద్రంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో శానివారం అటవీశాఖ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓలు మాట్లాడుతూ అడవుల రక్షణ, విస్తరణ, మొక్కలు నాటడం, చెట్ల పెంపకం, వన్యప్రాణులు సంరక్షణ, జీవివైవిద్యాన్ని కాపాడడం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. మానవుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ అభివృద్ధికి అడవులు ఎంతో అవసరమని పెర్కొన్నారు. పోడు వ్యవసాయం, గృహ వినియోగం వంటి కారణాలతో అడవులు అంతరించి పోతున్నాయని, ఇది ఇలాగే కొనసాగితే జీవుల మనుగడకే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పర్యావరణ సమతుల్యత సాదించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నర్సరీల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనాల ద్వారా పచ్చదనం పెంచడం, వన్యప్రాణుల అభయారణ్యాల్లో ఎకోసిస్టాన్ని పెంపొందించడం ద్వారా అడవులు జీవ వైవిద్యాన్ని కాపాడటం కోసం ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. అడవుల పరిరక్షణలో అటవీ అధికారులు, సిబ్బంది నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ సాంభశివరావు, బీట్ ఆఫీసర్‌లు శంకర్, రాంబాబు, వెంకటేష్, రాందాస్, బేస్‌క్యాంప్ సిబ్బంది, ఇతర రేంజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నామలపాడులో ఘనంగా రంజాన్ వేడుకలు

**బయ్యారం,మార్చి21,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం నామలపాడు పంచాయతీలో మైనార్టీ సోదరులు రంజాన్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నామలపాడు సర్పంచ్ వర్స దీపప్రకాష్‌దొర, కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్‌నాయక్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం ముస్లిం మతపెద్దలు ఖురాన్ విశిష్టతను తెలిపారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ ముస్లిం ప్రజలందరు రంజాన్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్స ప్రకాష్, మదర్‌సాబ్, బడేసాబ్, ఇస్మాయిల్, ఖలీమ్, పాషా, అప్సర్, యూసుఫ్, ఖాన్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**మహబూబాబాద్ ప్రతినిధి,మార్చి21,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం మున్సిపాలిటి పరిధిలోని ముస్లిం సోదరులందరు ఒక్కదగ్గరకు చేరుకొని ఈద్గా వద్ద సమూహంగా ప్రార్థనలు చేశారు. మతపెద్దలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి నేటితో ముగుస్తున్నందున ప్రత్యేక పార్థనలు చేశారు. బంధుమిత్రుల నడుమ సెమియా తదితర వంటకాలు చేసి ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో నారా దేవాన్ష్ జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి21,ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ కుమారుడు నారా దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు ఆధ్వర్యంలో నికిత్‌నాయక్, ఇక్షిత్‌నాయక్, ఆద్య, సన్ని, స్త్రైలిలు కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించి దేవాన్ష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి మాజీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రెమ్‌చంద్‌వ్యాస్, పట్టణ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర్లు, కొండపల్లి రాంచంద్రమ్మ, కట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌పై డిఎస్ఎఫ్ఐ వినూత్న నిరసన

**మహబూబాబాద్ టౌన్,మార్చి21,ప్రభాతవార్త:**




రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యారంగానికి ఏమాత్రం అనుకూలంగా లేదని డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ విమర్శించారు. శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యారంగ భవిష్యత్తును అంధకారంలో నెట్టేవిధంగా ఉందని విమర్శించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 0.6శాతం మాత్రమే పెంపుదల చూపడం శోచనీయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి విద్యా రంగానికి అధనపు నిధులు కేటాయించాలని లేనియెడల విద్యార్థులతోకలసి పెద్దఎత్తున ఆందోళనలు చెపడుతామని హెచ్చరించారు. కేలోతు సాయికుమార్, సూర్యప్రకాష్, శ్రీకాంత్, రమేష్, సురభిసాయి, సంతోష్, గౌతమ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ అభివృద్ధికి కేంద్రమంత్రి బండిసంజయ్ భారీ నిధులు

**భీమదేవరపల్లి: మార్చి 21 (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామపంచాయతీ సర్పంచ్ రమా రమేష్ ఆధ్వర్యంలో పాలకవర్గం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సర్పంచ్ రమా రమేష్ మాట్లాడుతూ ఎంపీ నిధులనుండి 10 లక్షల సిసి రోడ్లు, ఎన్ఆర్జిఎస్ నిధుల నుండి 15 లక్షలు మొత్తం 25లక్షల నిధులు విడుదల చేసిన కేంద్ర సహాయక మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కి గ్రామపంచాయతీ పాలకవర్గం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్లపెల్లి యాదగిరి, వార్డు సభ్యులు నక్క సరిత, చిట్యాల ఉమారాణి, పయ్యావుల రాజు, బుర్ర రంజిత్, బండి రమ, దేవరాజుల నాగరాజు, సిద్ధమల్ల రాజేందర్ బీజేపీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్, పృధ్వీరాజ్ , కొత్తకొండ బీజేపీ నాయకులు పొడపర్తి రమేష్, కంకల సదానందం, సముద్రాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## శనిగపురంలో రంజాన్ వేడుకలు

**మహబూబాబాద్ టౌన్,మార్చి21,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ పట్టణంలోని శనిగపురంలో శనివారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హజ్రత్‌బదియోద్దిన్ అహ్మద్ జిందేశా మధార్ సాబ్ దర్గాలో నిర్వహించిన వేడుకల్లో షేక్ అబ్దుల్ మజీద్ మాట్లాడుతూ మానవాళి శాంతి ఐక్యత కోసం ప్రవక్త మహ్మద్ 612-32ప్రారంభంలో ఇస్లాం మతాన్ని స్థాపించారని గుర్తుచేశారు. సౌదిలోని మక్కా ప్రాంతం బాకులో పురుడుపోసుకున్న ఇస్లాం వర్గాలుగా విడిపోయి అరబ్బులను అల్లా సాక్షిగా ఏకం చేసిందని పెర్కొన్నారు. రంజాన్ మాసం అత్యంత పవిత్రమైందని, ఉపవాస దీక్షల ద్వారా ఆత్మపరిశీలన, దానధర్మాలు, స్నేహాభావం ఫరిడవిల్లుతుందని అన్నారు. రంజాన్ విందు అనంతరం వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర బిసి సంఘం నాయకులు శంతన్ రామరాజు షేక్ అబ్దుల్ మజీద్‌ను శాలువాతో సత్కరించారు. 9వ వార్డు కౌన్సిలర్ కందుకూరి సుధామోహన్, 10వ వార్డు కౌన్సిలర్ బానోత్ రాము, 17వ వార్డు కౌన్సిలర్ గుగులోతు నరేష్, 20వ వార్డు కౌన్సిలర్ బానోత్ తేజస్వి, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ నాయిని రంజిత్, రాజునాయక్, వీరేందర్, లక్ష్మణ్, విష్ణు, రవీందర్‌రెడ్డి, సంపత్, రవి, సాధిక్, పాషా, శ్రీమన్, మసూద్, సుమన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న జగ్గుతండ సర్పంచ్,ఉపసర్పంచ్

**బయ్యారం,మార్చి21,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం జగ్గుతండ గ్రామపంచాయతీ నేతాజి నగర్‌లో శనివారం శనివారం నిర్వహించిన రంజాన్ వేడుకల్లో జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ, ఉప సర్పంచ్ గుంజ వీరస్వామిలు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత సామరస్యానికి రంజాన్ వేడుక ప్రతీక అని ముస్లిం సోదరులు రంజాన్‌ను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి కృషిచేస్తున్నట్లు సర్పంచ్ జయంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వట్టం సావిత్రి, మక్కల దుర్గారావు, తునికిపాటి నాగేందర్, సునిల్, సాయి, లోకేష్, వెంకటేష్, సాయి, ముస్లిం పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతు మహోత్సవానికి బయ్యారం రైతుల పయనం

**బయ్యారం,మార్చి21,ప్రభాతవార్త:**

సిద్దిపేట జిల్లా నంగనూరు మండలం నర్మెట్ట గ్రామంలో రైతు మహోత్సవం పేరుతో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంతో పాటు రైతు భరోసా నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి విడుదల చేయనున్నారని మండల వ్యవసాయ అధికారి కే.రాజు తెలిపారు. బయ్యారం మండలం నుండి 20మంది రైతులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని ఏవో తెలిపారు.

## పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి..

## న్యూడెమోక్రసీ నాయకుల డిమాండ్

కూసుమంచి, మార్చి 21 (ప్రభాతవార్త) :

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కూసుమంచి సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కూసుమంచి మండలకేంద్రంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లీటర్ పెట్రోల్ పై 2.35, డీజిల్ పై రూ.15లు పెంచటం వల్ల నిత్యావసర వస్తువుల రేట్లు, రవాణా చార్జీలు రైతుల భూముల దున్నే యంత్రాల రేట్లు అమాంతం పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు, రైతులు కార్మికులు సామాన్యులపై కోట్ల రూపాయల భారం పడి తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో కీలుబొమ్మగా మారి భారతదేశ సార్వభౌమాధికారాన్ని ట్రంపు కాల దగ్గర తాకట్టు పెట్టాడని, ట్రంపు ఆదేశాల అనుసారంగానే పనిచేస్తున్నాడు. మనదేశానికి కావలసిన పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ఎక్కడ కొనమంటే అక్కడ కొంటున్నాడని విమర్శించారు. మన దేశానికి ఇరాన్ మిత్ర దేశం అయినప్పటికీ ఆ దేశం మీద అమెరికా ఇజ్రాయిల్ అప్రజాస్వామికంగా దాడి చేసి ఆ దేశ సుప్రీమ్ అయతుల్లా ఖమేనీని హత్య చేసినా ఖండించలేని స్థితిలో మోడీ ఉన్నాడని అన్నారు. ఆసియా దేశాలపైన పెత్తనం కోసం ఆదేశాలలో ఉన్న ఆయిల్ వనరులు దోచుకోవటం కోసం అమెరికా చేస్తున్న యుద్ధం వలన ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇరాన్ హార్మోజ్ జలసంధిని మూసి వేయడం వల్ల ఈ పరిస్థితి నెలకొన్నదని అన్నారు. అయినా మన దేశానికి రష్యా తక్కువ ధరకు ఆయిల్ ను, సప్లై చేస్తామని చెప్పినప్పటికీ ట్రంపు ఈ నెల రోజులు రష్యా వద్ద ఆయిల్ కొనుగోలు చేయవచ్చు అని పర్మిషన్ ఇచ్చినా కూడా మోడీ పెట్రోలు, డీజిల్ రేట్లు పెంచి ప్రజలపై భారం వేయటం అత్యంత దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజలు వంట గ్యాస్ దొరకక ఒక్క సిలిండర్ రూ.2000 నుండి 3000 పెట్టి బ్లాకులో కొనుక్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఇది చాలదా అన్నట్లు మరల పెట్రోల్, డీజిల్, రేట్లు పెంచడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా పెంచిన రేట్లను వెంటనే తగ్గించి ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన అందించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు మాతంగి రామస్వామి, చెరుకుపల్లి వీరయ్య, బుర్ర సైదులు, బత్తుల ఉప్పలయ్య, మల్సూరు, కోటయ్య, వీరభద్రం, రాజేష్, ప్రకాష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన వైరా

### ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

వైరా టౌన్ మార్చి 21 (ప్రభాతవార్త)

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ దర్గా వద్ద నిర్వహిస్తున్న ప్రార్థనల నందు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఫోన్ ద్వారా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసం జరుపుకుంటారని ఆ అల్లా వైరా నియోజకవర్గ ప్రజలపై ముఖ్యంగా ముస్లిం సోదరులపై ఆశీస్సులు ఉంచాలని వారు కోరుకున్న కోరికలు నెరవేరాలని ముస్లిం కుటుంబ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మసీద్ కమిటీ చైర్మన్ రసూల్ ముస్లిం ప్రార్థనల కొరకు ఎమ్మెల్యే స్థలం కేటాయించడం సంతోషమని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి ముస్లిం సోదరులు జీవితాంతం రుణపడి ఉంటారని వారు తెలియజేశారు.

## చిన్న నాగారంలో నూతన అంగడి ప్రారంభం

ఇనుగుర్తి, మార్చి 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చిన్న నాగారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంగడి ని శనివారం స్థానిక ఎస్సై గంగారపు కరుణాకర్ లాంఛనంగా ప్రారంభించారు. సర్పంచ్ చెడుపాక సుజాత యాకన్న, ఉపసర్పంచ్



తుమ్మనపల్లి సతీష్ చారిలతో కలిసి ఆయన ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై కరుణాకర్ మాట్లాడుతూ.. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరికీ నిత్యావసర సరుకులు ఒకేచోట అందుబాటులో ఉండేలా సంతను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అంగడిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, నిర్వాహకులు ప్రశాంత వాతావరణంలో దీనిని కొనసాగించాలని సూచించారు. అలాగే, నూతన గ్రామ పాలక మండలి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఈ అంగడిని విజయవంతంగా ముందుకు నడిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలక మండలి సభ్యులు, వివిధ పార్టీల జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ సామూహిక ప్రార్థనలు

ఇనుగుర్తి, మార్చి 21, ప్రభాతవార్త:

పవిత్ర రంజాన్ మాసం ముగియడంతో మండల వ్యాప్తంగా రంజాన్ పండుగను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. గురువారం రాత్రి పవిత్ర



నెలవంక దర్శనమివ్వడంతో ముస్లింలు తమ నెల రోజుల ఉపవాస దీక్షలను విరమించారు. పండుగ రోజున మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు అందరూ ఒకచోట చేరి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం, చిన్నా పెద్దా తేడా లేకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని సంతోషంగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ ప్రార్థనా కార్యక్రమాల్లో మొలిసాబ్ అబ్దుల్ రెహమాన్, మస్జిద్ఏఅక్సా కమిటీ సదర్ సాబ్ ఎండీ అమీర్, నాయిబ్ సదర్ ఎండీ సలీమ్, ఇతర కమిటీ సభ్యులు, మత పెద్దలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

ఆత్మకూరు ప్రభాత వార్త మార్చి 21

ఆత్మకూరు మండలంలోని గూడెపాడు గ్రామంలో పవిత్ర రంజాన్ సందర్భంగా మాజీ కో ఆప్షన్ సభ్యులు బాబు మియా (చిరు) నిర్వహించిన వేడుకల్లో శాసనసభ పక్ష నేత సిరికొండ మధుసూదనా చారి, నాగూర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం మానవాళికి శాంతి, ప్రేమ, త్యాగ నీ రతిని చాటి చెప్తుందని కొనియాడారు. ముస్లిం సోదరులు నెల రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఆచరించిన ఉపవాస దీక్షలను సమాజంలో క్రమశిక్షణ పేదలకు చేసి ధన ధర్మాలను, సామాజిక సమానత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. సమాజంలో శాంతి సౌభాగ్యాలను వర్ధిల్లాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులకు ఎంతో పవిత్రమైనదని, ఈ పవిత్ర నెల మనందరికీ సామరస్యాన్ని, సోదరభావాన్ని పెంపొందించే సందేశాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రజలంతా మత భేదాలు లేకుండా కలిసికట్టుగా జీవించడం ద్వారా సమాజంలో శాంతి, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి సదానందం, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.






## దళితుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ లోనే దళితులకు అన్యాయం

### కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్

నర్సింహులపేట,మార్చి21 ప్రభాతవార్త

రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దళితులకు భారీ కోత పెట్టారని దళితులను మోసగించిన తీరుపై కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం




నాయకులు మందుల యాకుబ్,కురంది సురేష్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ లోనే దళితులను మోసగించిందని బడ్జెట్లో దళిత సంక్షేమానికి ప్రభుత్వ కేటాయింపులకు విడుదలకు ఖర్చుకు మధ్యన ఏమాత్రం పొంతన ఉండటం లేదని విమర్శించారు. సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం దక్కట్లేదన్నారు. విద్యార్థులు తీవ్ర స్వస్థత గురికావడం ఆత్మహత్యలు జరగడం పరిపాటిగా మారిందన్నారు. ప్రభుత్వ కేటాయింపులు జనాభా దామరక్ష ప్రకారంగా లేవన్నారు. గత మూడేళ్ల కాలంలో కేటాయించిన బడ్జెట్ పెట్టిన ఖర్చు మొత్తం దళితుల బడ్జెట్ పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

నర్సింహులపేట,మార్చి21 ప్రభాతవార్త



మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో రంజాన్ పండుగను ముస్లింలు ఈద్ఉల్ఫిత్తర్ (రంజాన్)వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని చివరి రోజున ప్రార్థనలో ముస్లింలు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులందరూ ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందోత్సవాల మధ్య జరుపుకొన్నారు. మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్, మజీద్ అజీజ్ మోలానా సాబ్, ఎండి మైనుద్దీన్ మాట్లాడుతూ.. సమాజంలో శాంతి, సౌభాతృత్వం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం 30 రోజుల కఠోర ఉపవాస దీక్ష విరమించుకుని రంజాన్ ను ఈద్గాలో, మసీదుల్లో నమాజ్ ప్రార్ధన చేసుకొని ఆప్తులను స్నేహితులను కలుసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారాన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఖాజా బాయ్, ఎండి అన్వర్, ఎండి జాహోర్, ఎండి రఫీ, నయీం పాషా, మస్తాన్, అంజద్ పాషా, అమీర్ భాష, ఇమ్రాన్ ఖాన్, మై పాషా, ఎండి మదార్ తదితరులు ఉన్నారు.

# గూడూరు లో రంజాన్ వేడుకలు

గూడూరు, మార్చి 21, ప్రభాతవార్త

మండలంలోని ముస్లిం సోదరు కుటుంబాలు రంజాన్ పర్వదినాన్ని



శనివారం ఘనంగా జరుపుకున్నారు. నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం శుక్రవారం రాత్రి నెలవంక దర్శనం ఇవ్వడంతో ఉపవాస దీక్షలు విరమించి మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల నుండి తరలివచ్చిన ముస్లిం సోదరులు శనివారం ఉదయం పట్టణంలోని పాకాల వాగు వద్ద గల ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పరస్పర ఆలింగనాలతో పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బంధుమిత్రులతో కలిసి పండుగ సంబరాలు జరుపుకున్నారు.

# అటవీ ఉద్యోగుల అవగాహన ర్యాలీ

గూడూరు, మార్చి 21, ప్రభాతవార్త

ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరు అటవీ శాఖ



అధికారులు ఉద్యోగులు శనివారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు అడవులను రక్షి ంచుకోవాలని, మొక్కలు విరివిగా నాటాలని ప్రచారం చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. జాతర పరిసరాలలో పడి ఉన్న వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని తొల గించారు. వన్యప్రాణుల రక్షణకు ప్రజలు అటవీ శాఖ వారికి సహకరి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓలు శ్రీనివాసన్, మాధవి లతోపాటు సెక్షన్ అధికారులు, ఎఫ్ బి ఓ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

గూడూరు, మార్చి 21, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ ఆరోపించారు. గూడూరులో శనివారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తున్నదని అన్నారు. ప్రధానంగా బీసీల సంక్షేమాన్ని విస్మరించి వారికి ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై సీఎంతో పాటు మంత్రులు ఎదురుదాడికి దిగడం విడ్డూరమన్నారు. ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పాలకులు తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిస్థాయి మెజారిటీ సాధించకపోవడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఓటమి భయంతోనే పరిషత్ ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకడుగు వేస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, బీసీలపై చూపుతున్న వివక్షతకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాల్లో ప్రజలు పెద్దెత్తున భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, ఆరె వీరన్న, కటార్ సింగ్, నరసింహనాయక్, చీదురు వెంకన్న, ఎదునూరి వెంకన్న, భూక్య సురేష్, వల్లెపు శ్రీను, చందర్, బోడ ఎల్లయ్య, బెజ్జం



# కోనాపురం గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభించిన ఎస్సై రాజ్ కుమార్

కొత్తగూడ మార్చి 21 ప్రభాత వార్త :

మండలం కోనాపురం గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను అధికారికంగా



ఎస్సై రాజ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోనాపురం సర్పంచ్ కుంజ భిక్షపతి, కాంగ్రెస్ మండల నాయకులు కర్ర జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎస్సై , సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామ ప్రజల రక్షణే ధ్యేయంగా, గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ఈ కెమెరాలను ఏర్పాటు చేశాం. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరస్థుల్లో భయం పెరుగుతుందని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడం సులువు అవుతుందని, వంద మంది పోలీసుల పనిని ఒక కెమెరా చేస్తుందని, గ్రామస్తులు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

# బిట్ల బ్రదర్స్ ను పరామర్శించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

కొత్తగూడ మార్చి 21 ప్రభాతవార్త :

మండలంలోని గుండంపల్లి కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి చెందిన బిట్ల రాంచందర్, బిట్ల శ్రీనివాస్ ల తండ్రి బిట్ల వీరయ్య ఇటీవల అనారోగ్యంతో



స్వర్గస్తులైనారు శనివారం గుండంపల్లి వారి స్వగృహం కు చేరుకొని బిట్ల వీరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తదనంతరం బిట్ల బ్రదర్స్ ను పరామర్శించి సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని కల్పించి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గట్టి కొమ్మక్క రామస్వామి, తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, మాజీ ఎంపీపీ బానోత్ విజయ రూప్సింగ్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, వెలుదండి వేణు, నోముల ప్రశాంత్, వల్లెపు రంజిత్, బోయినేని ప్రశాంత్ రెడ్డి, జీ రాజు, యాదగిరి కిరణ్ పాల్గొన్నారు.

# ధర్మపురంలో స్మశాన వాటిక అభివృద్ధి

ధర్మసాగర్ , మార్చి 21 (ప్రభాతవార్త):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ బొమ్మినేని రమాదేవి-రఘోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ కాలనికి చెందిన స్మశాన వాటికను వారి స్వంత ఖర్చులతో శనివారం చదును చేయించడం జరిగింది. గ్రామ ప్రజల సౌకర్యార్థం ఈ చర్య తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. స్మశాన వాటిక సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, వాటిని దృష్టిలో ఉంచుకొని ఈ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని, అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.






# ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతున్న మోడీ ప్రభుత్వం

దమ్మపేట, మార్చి 21 ప్రభాతవార్త:

వంటగ్యాస్ ధరలను పెంచి ఇప్పుడు మరలా ప్రీమియం పెట్రోల్ ధరలను పెంచి దేశ ప్రజలపై కేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్థిక భారాలు మోపుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. శనివారం పెంచిన పెట్రోల్ ధరలు తగ్గించాలని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధంలో దేశంలోని కార్పొరేట్‌లు మాత్రమే లాభాలు దండుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే వంట గ్యాస్ కమర్షియల్ గ్యాస్ ధరలను పెంచడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ క్రమంలో పెట్రోల్ ధరలు పెంచడం అంటే నిత్యవసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య మధ్యతరగతి ప్రజలకు తీవ్ర బాధలు పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మురహరి రఘు, కోడూరి కృష్ణ, రామకృష్ణ, కోటేశ్వరరావు, కొర్రాజులు, విజయలక్షి ్మ, యశోద తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో సీతారామ ప్రాజెక్టు కు 5 వేల కోట్ల రూపాయలు కేటాయించాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ

కామేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా లో 7 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే సామర్థం ఉన్న సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన 11 వేల కోట్ల రూపాయల నిధుల్లో 202627 ఆర్థిక బడ్జె ట్ లో 5 వేల కోట్ల రూపాయలు కేటాయిం చాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ కోరారు. శనివా రం కామేపల్లి రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ రంగం కు నిధులు కేటాయిం పులు తక్కువ చేయుడం, సీతారామ ప్రాజెక్టు కు కేవలం మూడు వందల ము ప్పై ఆరు కోట్ల రూపాయలు కేటాయించ డం పై శనివారం కామేపల్లి లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నీటి పారుదల ఉన్నత స్థాయి సమీక్ష సమా వేశంలో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయు టకు 11 వేల కోట్ల రూపాయలు అంచనా వేసి రాష్ట్ర బడ్జెట్లో మాత్రం గత సంవ త్సరం కేటాయింపులు 699 కోట్ల రూపా యల ఉంటే ఈ బడ్జెట్లో కేవలం మూడు వందల ముప్పై ఆరు కోట్ల రూపాయలు కేటాయించడం ప్రాజెక్టు పూర్తి చేయుటకు ప్రభుత్వం కు ఉన్న చిత్తశుద్ధి అర్థం అవు తుంది అని అన్నారు. వ్యవసాయ రంగం కు కూడా గత బడ్జెట్ కంటే నిధులు కేటా యింపులు తక్కువ చేశారు అని బడ్జెట్ ప్రతిపాదనలు సవరించి సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు కేటాయింపులు పెంచాలి అని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు గుర్తిం పు తోపాటు సబ్సిడీలు రాయితీలు ప్రోత్సాహకాలు కు అవసరమైన నిధులు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం శ్రీనివాస్, సిఐటియు మండల కార్యదర్శి బి. శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు సింగం వెంకన్న, బాలాజీ, రవి, లాలు, వెంకటేశ్వర్లు, వీరయ్య, సేటియా, రమణ, దీవెల నరసింహారావు కె. భద్రయ్య, డి. రంగయ్య తదితరులు పా ల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు విగ్నేష్ ఎంపిక

దమ్మపేట రూరల్ మార్చి 21 ప్రభాత వార్త :

హైదరాబాదులో జరిగిన సీనియర్స్ బాయ్స్ రాస్తాయి సెలక్షన్స్ లో సౌత్ జోన్ కు దమ్మపేట పీఎం శ్రీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న



పి. విగ్నేష్ ఎంపికయ్యాడు. ఈనెల 21, 22 తేదీల్లో ఒంగోలులో జరిగే సౌత్ జోన్ పోటీల్లో పాల్గొన్నాడు. విగ్నేష్ ఎంపిక ఇవ్వడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. ఉషారాణి, పిడి మల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# హోటళ్లకు గుదిబండగా మారిన గ్యాస్ బండ

**-గ్యాస్ కొరతతో పలు హోటళ్ల మూసివేత**
**-ఇబ్బందుల్లోకి కూరుకపోతున్న యాజమాన్యం**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా యుద్ధం కారణంగా భారతదేశ వ్యాప్తంగా గ్యాస్ కొరత ఏర్పడింది. దీంతో వ్యాపారవర్గాలు, హోటళ్ల యాజమాన్యం తమ వ్యాపారాన్ని మూసివేస్తున్నారు. దేశ్యాప్తంగా కమిర్షియల్ గ్యాస్‌కు ప్రభుత్వం నో చెప్పడంతో మహబూబాబాద్ జిల్లాలో సైతం వ్యాపార




వర్గాలు చేసేది ఏమి లేక పెద్దపెద్ద రెస్టారెంట్స్, హోటల్స్ నుండి బడ్డీకోట్లు, టిఫిన్‌సెంటర్‌లు సైతం ముసివేయాల్సి వస్తుందని యాజమాన్యం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో బుక్ చేసిన వెంటనే కమర్షియల్, గృహ అవసర గ్యాస్ ఒక్కరోజులోనే వచ్చేదని ఇప్పుడు పూర్తిగా కమర్షియల్ గ్యాస్ బంద్ చేయగా గృహ అవసరానికి మాత్రం బుక్ చేసిన తర్వాత గ్యాస్‌బండ రావడానికి పది రోజులకు పైగా పడుతుందని దీంతో హోటళ్లను మూసివేసే దుస్థితి ఏర్పడిందని, అంతేగాకుండా హోటళ్లకు అద్దె మాత్రం సకాలంలో కట్టాల్సి వస్తుందని, మాస్టర్లకు సైతం జీతాలు చెల్లించక తప్పడంలేదని తద్వారా హోటళ్ల యాజమాన్యం తీవ్ర నష్టాల్లో కూరుకపోవాల్సి వస్తుందని అంటున్నారు. ఇది ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో తమ హోటళ్లను పూర్తిగా మూసివేయాల్సి వస్తుందని మా జీవనాధారం అయిన హోటళ్లు లేకపోతే మేము ఎలా జీవించాలో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొని కమర్షియల్ గ్యాస్ అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని పలు హోటళ్ల యాజమాన్యం కోరుతున్నారు.

# హత్య కేసును ఛేదించిన మడికొండ పోలీసులు

**మార్చి21(ప్రభాతవార్త)కాజిపేట్**

కాజీపేట మండలం కడిపికొండ రాజీవ్ గృహ కల్ప,లో జరిగిన తండ్రి కూతుళ్ళ సజీవ దహన ఘటన అల్లుడే ఈ దారుణానికి ఒడిగట్టాడని అని సంఘటనా స్థలంలో కీలక ఆధారాలను సేకరించగా నిందితుడు అల్లుడే పొక్కుల.ప్రవీణ్ అనిగుర్తించారు.మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరం జరిగిన ప్రదేశం బ్లాక్‌నెం.05,క్వార్టర్నం.24,రాజీవ్ గృహ కల్ప, కడిపికొండ, అరెస్ట్ చేయబడిన నిందితుల వివరాలు పొక్కుల.ప్రవీణ్ తండ్రి లింగమూర్తి, వయసు,30 సం,గంగపుత్ర కులము గ్రామము, శాయంపేట హవేలి, గీసుగొండ మండలం, ప్రస్తుతం ఉంటున్న నివాసం మల్కాజ్ గిరి, మేడ్చల్ జిల్లా.నిందితుని తల్లిదండ్రులు పొక్కుల.లింగమూర్తి సరస్వతి వీరికి ఇద్దరు కుమారులు రవీందర్ ప్రవీణ్. రెండవ కుమారుడైన ప్రవీణ్ కు భాష బోయిన.రాజశ్రీ కి 18 నవంబర్ 2023 న పెద్దల సమక్షంలో వివాహం జరిగినది. ప్రవీణ్ కు వరకట్నంగా 3 లక్షల రూపాయలు పెట్టుబోతలు ఇచ్చి వివాహం జరిపించాడు. నిందితుడు ప్రవీణ్ కొక కోలా కంపెనీలో ప్రైవేట్ జాబ్ చేస్తూ ఉండేవాడు వీరికి ఇద్దరు పిల్లలు ఒక్క బాబు జయాన్స్ 1 1/2 సంవత్సరాలు వయసు, పాప,జయ శ్రీ దివిష, వయసు 6 నెలలు. పాప పుట్టినప్పటి నుండి పని మానేసి ఏదైనా బిజినెస్ చేసుకుంటానని అదనపు కట్నం కోసం తన భార్యను శారికంగా మానసికంగా వేధిస్తుండేవాడు. తన భార్య పలుమార్లు తండ్రికి చెప్పి బాధపడుతుండేది ఈ




కారణంతో మామ రాజశేఖర్ అల్లుడైన ప్రవీణ్ను నా కూతురిని అదనపు కట్నం కోసం వేధిస్తే నిన్ను చంపుతానని బెదిరించాడు. నిందితుడు ప్రవీణ్ కు భార్య రాజశ్రీకు 17.03.2026 రోజున కట్నం గురించి గొడవ పడగా త్రాగి ఉన్న మామ ఎక్కడ తనను చంపుతాడాని భయం వేసి ఇద్దరిని హతమార్చాలని డిసైడ్ అయ్యాడు. దీంతో ఇంట్లో ఉన్న అపటికే తెచ్చిపెటూకున డీజిల్ బాటిల్,సుత్తి ని సిద్ధం చేసుకునాడు. తేదీ:18.03.2026 ఉదయం సుమారు మూడు గంటల ప్రాంతంలో సుత్తితో మొదట మామను తర్వాత భార్య అయిన రాజశ్రీ ని గట్టిగా ఇద్దరి తలల పై కొట్టి, వారు బ్రతికితే ఎక్కడ చంపుతారో అని బయపడి వారి ఇద్దరి పై డీజిల్ పోసి అగ్గి పుల్లతో నిప్పంటించి ఇద్దరినీ చంపి వేసి తదనంతరం నిందితుడైన ప్రవీణ్ తన ఇద్దరు పిల్లలను తీసుకొని బయటకు వచ్చి ఎదురింటి వాళ్ల నమ్మించడానికి నిద్ర లేపే వాళ్లంతట వాళ్ళు గొడవపడి తగల పెట్టు కున్నారు. అని నమ్మబలికి డయల్ 108,100 కు కాల్ చేశాడు. బందువులకు కూడా అదే విదంగా చెప్పినమ్మించాడు. అంతలో విషయం తెలుసుకున రాజశ్రీ చెల్లెలు, తేజశ్రీ అక్కడికి చేరుకోగానే ఎవిదంగా జరిగింధి అని బావని (నిందితుడు ప్రవీణ్ని అడగగా పొంతన లేని సమాధానం చెబుతూ అక్కడ నుండి పారిపోయాడు. ఇన్నీ రోజులు హైదరాబాదులో పరిసర ప్రాంతాల్లో తిరిగి, ఈ రోజు నా పిల్లలు ఎల ఉన్నారో అని నామిధ అయిన కేసు విషయం గూర్చి కడిపికొండ లోని మా,బంధువులను అడిగితెలుసుకుంధామని, వెళ్లగా కడిపికొండ బ్రిడ్జ్ వద్దకు రాగా పోలీస్ వారు పట్టుకున్నారు. తాను నేరం చేయడానికి ఉపయోగించిన సుత్తె డీసెల్ బాటిల్ ను క్వాటర్స్ పక్కన చెట్లలో పడవేసనని చెప్పగా,అక్కడకు వెళ్ళి స్వాధీన పర్చుకున్న వస్తువులు సుత్తె, మొబైలు, పోస్ట్ డీసెల్ కలిగిన తంసప్ బాటిల్. అ వస్తువులను స్వాదిన,పరుచుకున్నారు.సజీవ దహనమైన కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కాజిపేట్ ఏసీపి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మడికొండ ఇన్స్పెక్టర్, పుల్యాల.కిషన్,ఎస్సై, పేగడ.రాజ్ కుమార్ మడికొండ పోలీస్ బృందం కేసును ఛేదించారు.నిందితులను రిమాండుకు తరలించినట్లు పేర్కొన్నారు. కేసు ఛేదనకు కృషి చేసిన బృందానికి అభినందనలు తెలిపారు

# డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**గార్ల బయ్యారం సీఐ రవీందర్.**

**బయ్యారం,ప్రభాత వార్త,మార్చి 21.**

డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని గార్ల బయ్యారం సీఐ రవీందర్ అన్నారు.బయ్యారం మండలం బాలాజీపేట పంచాయతీలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సీఐ రవీందర్ పాల్గొని మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్,మత్తు మందులు,గుట్కాలు వాడకం ప్రమాదకరమన్నారు .విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని,సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సీఐ సూచించారు. బ్యాంక్ ఖాతా,ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు



కావొద్దని సూచించారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని,ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,వాహనదారులు హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చెయ్యరాదని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, సర్పంచ్ పార్వతి,పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**- రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 21 ప్రభాతవార్త :**




తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 సంవత్సరానికి ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ బడ్జెట్లో విద్యారంగానికి 8.22శాతం నిధులను మాత్రమే కేటాయించిందని ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. శనివారం ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కెయూ మొదటి గేట్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మందనరేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు చాలా ఉన్నాయన్నారు. ఈ రాష్ట్రంలో దాదాపు 8వేల కోట్లదాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్ మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీనితో పోలిస్తే చాలా సమస్యలు విద్యారంగంలో ఉన్నాయన్నారు. గురుకులాలకు సొంత భవనాలు లేవని, అలాగే ఎస్ఎంహెచ్ హాస్టల్స్‌కు సొంత భవనాలు లేవు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ యూనివర్సిటీలకు సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నాయన్నారు. ఇన్ని సమస్యలను పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 2026-27 సంవత్సరంకలిపి మొత్తం 26,674 కోట్లు కేటాయించిందన్నారు. ఇంత తక్కువ బడ్జెట్ తో రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించలేక పోతుందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి విద్యారంగాన్ని చిన్నచూపు చూడకుండా 30శాతం నిధులు కేటాయించి రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు నడవాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు ఆందోళనలు చేస్తామని ఈ సందర్భంగా మంద నరేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ కెయూ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప భరత్, ఏబిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి పృద్వీరాజ్, ఏబిఎస్ఎఫ్ కెయూ కమిటీ సభ్యులు తాండ్ర రాజేష్, చెప్యాల కళ్యాణ్, కిరణ్, అభి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో పోస్టర్ ఆవిష్కరించిన పిడిఎస్యు నాయకులు

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 21 ప్రభాతవార్త :**

పీడీఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం పిలుపులో భాగంగా కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి ఈనెల23 నుంచి 30వరకు జరిగే వర్ధంతి సభల గోడపత్రికలను శనివారం ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రిమహేష్ మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవులు బ్రిటిష్ వలస పాలనపై తిరుగుబాటు జెండాఎత్తి విప్లవాగ్ని రగిలించి భారతదేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సోషలిజం, సమ సమాజస్థాపన కొరకు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా ఈదేశం కొరకు అర్పించారన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు మోహన్, మహేష్, యూనివర్సిటీ నాయకులు రాజేష్, రాంబాబు, బాలరాజు రచన, మోనిక, హరిక, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

